APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 30- 08- 2025 | సంపుటి : 16 | సంచిక : 8 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి



కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం

2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్



## మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

- అన్ని విద్యా సంస్థల్లో ఫేషియల్ రికగ్నేషన్
- విద్యాశాఖపై ఐసీసీలో సీఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్- నీలగిరివార్త :**

పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాల నుంచి విశ్వవిద్యాలయాల వరకు విద్యా బోధనలో నాణ్యతా ప్రమాణాలు మరింత పెంచాలని రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు- ప్రొఫెషనల్ విద్యాసంస్థల్లో లోటు-పాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యాశాఖపై ఐసీసీలో సీఎం సమీక్ష నిర్వహించారు. విద్యాశాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగు దొడ్లు, ప్రహరీల నిర్మాణం వేర్వేరు విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. నిర్మాణాల నాణ్యతా ప్రమాణాలు, పర్యవేక్షణ, నిధుల మంజూరు,

మిగతా 2వ పేజీలో..

# లంబాడీలు ఎస్టీలా? కాదా?

- వారిని ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని సుప్రీంకోర్టులో పిటిషన్
- వారి వల్ల కోయజాతికి అన్యాయం జరుగుతోందని పిటీషనర్ వాదన
- విచారణకు స్వీకరించిన భారత దేశ సర్వోన్నత న్యాయస్థానం
- కౌంటర్ దాఖలు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసు





**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలోనుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు కాగా, దీనిపై సుప్రీంకోర్టు శుక్రవారం విచారణ జరిపింది. కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చటంపై గతంలో తెలంగాణ హైకోర్టులో తెల్లం వెంకట్రావు పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో హైకోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ తెల్లం వెంకట్రావు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. లంబాడీ, సుగాలీ, బంజారాలను ఎస్టీ జాబితాలో నుంచి తొలగించాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు.లంబాడీ, సుగాలీ, బంజారాలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మెరుగైన స్థానంలో ఉన్నారని పిటిషన్‌లో తెల్లం వెంకట్రావు పేర్కొన్నారు. వారిని ఎస్టీ జాబితాలో చేర్చడం వల్ల కోయ సామాజిక వర్గానికి అన్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. శుక్రవారం జస్టిస్ జేకేమహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు ధర్మాసనం కేంద్రం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఎస్టీ జాబితా నుంచి వారిని తొలగించాలని కోరుతూ భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, మాజీ ఎంపీ సోయం బాపురావు, మరి కొందరు సుప్రీంకోర్టును

మిగతా 2వ పేజీలో..



## స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

- మాజీ మంత్రి కేటీఆర్ డిమాండ్
- సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమని విమర్శలు
- విద్యార్థుల జీవితాలతో రేవంత్‌రెడ్డి ఆడుకొంటున్నాడని మండిపాటు
- స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని వెల్లడి

**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :**

సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకుండా తీవ్ర జాప్యం చేస్తుందని మండిపడ్డారు. స్కాలర్‌షిప్ బకాయిలపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. స్కాలర్‌షిప్‌లను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో సీఎం రేవంత్‌రెడ్డి ఆడుకుంటున్నాడని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పెండింగ్‌లోఉన్న స్కాలర్ షిప్‌లను తక్షణమే విడుదల చేయించాలని,

మిగతా 2వ పేజీలో..

# యూరియా కొరత.. రైతులకు కలత

- తెలంగాణ వ్యాప్తంగా రైతుల ఆందోళన
- పొద్దంతా క్యూలో ఉన్నా ఒక్క బస్తా దొరకట్లే!
- అన్నదాతలు ఆవేదనలో పడరాని పాట్లు
- పనులు మానేసి పీఏసీఎస్‌ల వద్ద పడిగాపులు
- వర్షాలను లెక్క చేయకుండా ఎదురుచూపులు
- యూరియా కోసం రోడ్డెక్కి రైతన్నల ధర్నా
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా పంపిణీలో విఫలం అయ్యాయని బీఆర్ఎస్ ఆందోళన



**తీరనున్న యూరియా కష్టాలు**

- ఫలించిన రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి

2 లో..

**ప్రత్యేకప్రతినిధి- నీలగిరివార్త :**

వానాకాలం, యాసంగి సీజన్ ఏదైనా రైతన్నలకు యూరియా తిప్పలు తప్పడం లేదు. కొన్ని రోజులుగా తెలంగాణలో యూరియా కోసం అన్నదాతలు పడరాని పాట్లు పడుతున్నారు. వ్యవసాయ పనులు మానేసి మరీ పీఏసీఎస్‌ల ఎదుట ఉదయం నుంచి సాయంత్రం వరకు పడిగాపులు కాస్తున్నారు.ఎక్కడ చూసిన ప్రతిరోజూ తెల్లవారు జాము నుంచే కార్యాలయాల వద్ద బ్యాగులు,ఆధార్‌కార్డులు, చెప్పులను క్యూలో పెట్టి మరీ ఎదురుచూస్తున్నారు. పొద్దంతా లైన్‌లో నిలబడినా సరిపడా యూరియా అందక రైతులు బోరుమంటున్నారు. ప్రభుత్వం నిబంధనలు విధిస్తూ ఒక్కో రైతుకు రెండు బస్తాల యూరియా మాత్రమే అందిస్తుండటంతో మండిపడుతున్న పరిస్థితి కొనసాగుతోంది.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరిపడా యూరియా అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శలు గుప్పిస్తున్నారు. అయితే

మిగతా 2వ పేజీలో..



## నేటి నుంచి అసెంబ్లీ

- కాళేశ్వరం, బిసి రిజర్వేషన్లపై చర్చ
- ఏర్పాట్లను సమీక్షించిన స్పీకర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు శనివారం నుంచి అంటే.. ఆగస్టు 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై చర్చించ నున్నారు. తొలిరోజు దివంగత జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సంతాపం ప్రకటిస్తారు. నేటి నుండి ప్రారంభం కానున్న తెలంగాణ రాష్ట్ర శాసనసభ, శాసనమండలి సమావేశాల నేపథ్యంలో నిర్వాహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు శాఖ ఉన్నతాధికారులతో శాసనసభ భవనంలోని స్పీకర్ ఛాంబర్‌లో తెలంగాణ శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ముందస్తు సమావేశం నిర్వహించారు. శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి , డిప్యూటీ- చైర్మన్ శ్రీ బండా ప్రకాష్ ముదిరాజ్ ,లెజిస్లేటివ్ సెక్రటరీ డా. వి. నరసింహా చార్యులు, రాష్ట్ర

మిగతా 2వ పేజీలో..

## జిఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

- రాష్ట్రాలు బలపడితేనే..దేశం పటిష్టంగా ఉంటుంది
- జిఎస్టీ నష్టాలకు కేంద్రమే ప్రత్యామ్నాయం చూడాలి
- తెలంగాణ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క డిమాండ్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**



రేట్ రేషనలైజేషన్‌పేరుతో రాష్ట్రాలకు రెవెన్యూ తగ్గే ప్రమాదం ఉందని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఫెడరల్ స్ఫూర్తితో కేంద్రం వ్యవహరించాలని అన్నారు. ఢిల్లీలో జరిగిన సమావేశంలో జిఎస్టి రేషనలైజేషన్ అంశంపై సుదీర్ఘ చర్చ జరిగిందన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రాలఆర్థిక పరిస్థితులు బాగేంటేనే.. దేశం బాగుంటుందని తెలియజేశారు. రేషనలైజేషన్‌ను ఆహ్వానిస్తూనే రాష్ట్రాలకు జరిగే నష్టానికి..పరిహారం చెల్లించే మార్గాలను కేంద్రం ఆలోచించాలని కోరారు. సెప్టెంబర్ 3న మరోసారి ఢిల్లీలో 8 రాష్ట్రాల ఆర్థిక మంత్రులు, జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో తమ డిమాండ్లు లేవనెత్తాలని కేంద్రం నిర్ణయం

మిగతా 2వ పేజీలో..



## సుప్రీం జడ్జిలుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీ

- నూతన జడ్జిలతో ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ విపుల్ ఎం.పంచోలీలు సుప్రీంకోర్టు జడ్జీలుగా ప్రమాణస్వీకారం చేశారు. భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ శుక్రవారం వారితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇద్దరు కొత్త జడ్జీల నియామకంతో కోర్టులో పూర్తి స్థాయి జడ్జీల సంఖ్య తిరిగి 34కి చేరుకుంది. 2025 నవంబర్ 23న సిజెఐ బిఆర్ గవాయ్ పదవీవిరమణ చేసే వరకు సుప్రీంకోర్టు ఫుల్ బెంచ్ విధులు నిర్వహించనుంది. అయితే జస్టిస్ పంచోలీని సుప్రీంకోర్టుకు ఎంపిక చేస్తూ కొలిజీయం తీసుకున్న నిర్ణయంపై ఆసభ్యుల్లో

మిగతా 2వ పేజీలో..

## ఆసియా టెక్నాలజీ హబ్‌గా విశాఖ

- విశాఖ ఆర్థిక రాజధానిగా అభివృద్ధి
- ఫుడ్ మాన్యుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌లో చంద్రబాబు



**విశాఖపట్నం- నీలగిరివార్త :**

ప్రస్తుతం విశాఖ ఆర్థిక రాజధానిగా, ఆసియా టెక్నాలజీ హబ్‌గా ఎదగబోతోందని సీఎం చంద్ర బాబు నాయుడు ప్రకటించారు. విశాఖలో డేటా సెంటర్, సీ కేబుల్ ఏర్పాటు-కాబోతున్నాయని, ఈ కేబుల్ ద్వారా విశాఖ ప్రపంచంతో అనుసంధానం అవుతుందని తెలిపారు.దీని ద్వారా విశాఖ భారత్‌కే -టెక్నాలజీ హబ్‌గా ఎదుగుతుందని అన్నారు. విశాఖలో ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఐటీకి సరికొత్త గమ్యస్థానం విశాఖ అని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలో అనేక అవకాశాలున్నాయని వివరించారు. ఈ రంగంలో ఏపీ 50 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ కలిగి ఉందన్నారు. వ్యవసాయం నుంచి 35 శాతం

మిగతా 2వ పేజీలో..

## స్వతంత్ర ఎమ్మెల్యేగా హాజరవుతున్నా : రాజాసింగ్



**హైదరాబాద్- నీలగిరివార్త :**

బిజెపికి రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాలకు తాను స్వతంత్ర ఎమ్మెల్యేగా హాజర వుతానని రాజా సింగ్ స్పష్టం చేశారు. తాను ప్రస్తు తం ఇండిపెండెంట్ ఎమ్మెల్యేనని ఆయన తెలిపారు. శుక్రవారం హైదరాబాద్‌లో మాట్లాడుతూ.. ఇండి పెండెంట్ ఎమ్మెల్యేగా తనకు ఇప్పుడు స్వేచ్ఛ ఎక్కు వ ఉందన్నారు. ఒకప్పుడు అసెంబ్లీలో ఏం మాట్లా డాలన్నా పార్టీ అగ్రనాయకత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉండేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసే సమయం వరకు సభలో మాట్లాడే అవకాశాన్ని పార్టీ

మిగతా 2వ పేజీలో..

# ఇంకా మూడున్నాయ్!

- బంగాళాఖాతంలో మరో మూడు అల్పపీడనాలు!
- వాతావరణశాఖ అధికారులు పేల్చిన మరో బాంబు
- మరో 2,3 రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు పడే ఛాన్స్
- కామారెడ్డి జిల్లాపై మినీ క్లౌడ్ బరస్ట్‌తో కుండపోత
- మెదక్, నిజామాబాద్, నిర్మల్ జిల్లాలు వరదలతో అతలాకుతలం
- హైదరాబాద్‌కు వాతావరణ శాఖ హెచ్చరిక



**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**

రానున్న రెండు మూడు రోజుల్లో బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఉన్నతాధికారులు చెబుతున్నారు. సెప్టెంబర్ 2 నాటికి అల్పపీడనం ప్రభావంపై స్పష్టత వస్తుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఉన్నతాధికారి నాగరత్న తెలిపారు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో వర్షాలు దంచి కొడుతున్నాయి. బంగాళాఖాతంలో తీరాన్ని దాటిన తీవ్ర అల్పపీడనం మరింత ముందుకు కదిలింది. ప్రస్తుతం మధ్య ఛత్తీస్‌గఢ్ ప్రాంతంలో అల్పపీడనం కొనసాగుతుంది. మరోవైపు తూర్పు ఆగ్నేయ దిశలో మధ్య బంగాళాఖాతం వరకు రుతుపవన ద్రోణి కొనసాగుతుంది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. కామారెడ్డి, మెదక్, నిజామాబాద్, నిర్మల్ జిల్లాలు భారీ వర్షాలతో అతలాకుతలం అవుతున్నాయి. మరో రెండు మూడు రోజులు తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఇదే సమయంలో

మిగతా 2వ పేజీలో..

**గోదావరి ఉగ్రరూపం**

- ఆదిలాబాద్, నిర్మల్ సహా అనేక జిల్లాల్లో వరద ముప్పు
- కోతకు గురైన రోడ్లు. ముంపునకు గురైన గ్రామాలు
- లోతట్టు ప్రాంతాలు జలమయం.. గ్రామాల మధ్య రాకపోకలు బంద్
- కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద ప్రమాద హెచ్చరికలు జారీ!
- మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా భారీ ప్రవాహం
- రాష్ట్రంలో ప్రధాన ప్రాజెక్టులకు భారీ వరద

2 లో..

# కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాం

## అనుమతి కోరుతూ స్పీకర్‌కు బిఆర్ఎస్ వినతిపత్రం

**హైదరాబాద్ :** అసెంబ్లీలో శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలిశారు. నేటి నుంచి ప్రారంభమయ్యే శాసనసభ సమావేశాల్లో కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్‌పాయింట్ ద్వారా వివరించే అవకాశాన్ని బీఆర్ఎస్ఎల్పీకి కల్పించాలని స్పీకర్‌కు వినతిపత్రం సమర్పించారు. స్పీకర్‌ను కలిసిన వారిలో అసెంబ్లీలో బీఆర్ఎస్ విప్ కేపీ వివేకానంద, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, బీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయ కార్యదర్శి ఎం రమేష్ కుమార్ రెడ్డి ఉన్నారు.

# ఇంకా మూడున్నయ్!

మొదటిపేజీ తరువాయి..

వాతావరణ శాఖ మరో బాంబు పేల్చింది. బంగాళాఖాతంలో త్వంలో మరోమూడు అల్పపీడనాలు ఏర్పడబోతున్నాయని చెప్పారు. గత 24-48 గంటల్లో కామారెడ్డిలో 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదైంది. కామారెడ్డిలో 60 సెం.మీ. సిద్ధిపేటలో 20 సెం.మీ.కంటే ఎక్కువ మెదక్ లో 30సెం.మీ.వరకు వర్షపాతం నమోదైంది.భారీ వర్షాల కారణంగా కామారెడ్డి, మెదక్ జిల్లా ల్లో గురువారం స్కూళ్లు, కాలేజీలకు సెలవు ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నిజామాబాద్, నిర్మల్, హైదరాబాద్ తదితర జిల్లాల్లోనూ పాఠశాలలకు హాలిడే ఇవ్వాలనే వినతులు వినిపిస్తున్నాయి. నిర్మల్ జిల్లాలో బుధ, గురువారాల్లో భారీ వర్షం కురిసింది.

# స్వతంత్ర ఎమ్మెల్యేగా హాజరవుతున్నా

మొదటిపేజీ తరువాయి..

ఇచ్చేది కాదని పేర్కొన్నారు. కానీ సభలో తనకు మాట్లాడే అవకాశం ఇస్తే వివిధ అంశాలు లేవనెత్తుతానన్నారు. తనలాగే బీజేపీలో చాలా మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. దీనికి తాజా ఉదాహరణ చేవెళ్ల ఎంపీ వ్యవహారమేనని తెలిపారు. వారిలాగే చాలా మంది పదవులు పోతాయని పార్టీలో జరుగుతున్న ఇబ్బందులపై నోరు విప్పడం లేదన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉన్నా.. వాటిని కొంతమంది సర్వనాశనం చేశారంటూ బీజేపీలోని పలువురు నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే ఇప్పటివరకూ ఢిల్లీలోని బీజేపీ నేతల నుంచి తనకు ఎలాంటి ఆదేశాలు రాలేదన్నారు. ఒకవేళ వస్తే ఇక్కడ నెలకున్న ఇబ్బందులను వారికి వివరించిన తర్వాతే మళ్లీ ఆ పార్టీలోకి వెళ్తానని స్పష్టం చేశారు.

# సుప్రీం జడ్జిలుగా జస్టిస్ అరాధే, జస్టిస్ పంచోలీ

మొదటిపేజీ తరువాయి..

ఒకరైన జస్టిస్ బి.వి.నాగరత్న భిన్నాభిప్రాయం వ్యక్తం చేశారు. భారత హైకోర్టు జడ్జీల సీనియారిటీ జాబితాలో జస్టిస్ పంచోలి 57వ స్థానంలో ఉన్నారని, ఆయనకంటే సీనియర్లుగా ఉన్న పలువురు ప్రతిభావంతులైన జడ్జీలు ఉన్నారని జస్టిస్ నాగరత్న పేర్కొన్నారు. జస్టిస్ పంచోలికి పదోన్నతి కల్పించాలన్న నిర్ణయం జ్యుడీషియల్ నిర్వహణకు ప్రతికూలంగా ఉందని, ఇది సుప్రీం కోర్టు కొలీజియం విశ్వసనీయతను ప్రమాదంలో పడేస్తుందని అన్నారు.

# యూరియా కొరత.. రైతులకు కలత

మొదటిపేజీ తరువాయి..

యూరియా కొరత పొలిటికల్ టర్న్ తీసుకుంది. దీనిపై అధికార , ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై మరొకరు ఆరోపణలు చేసుకుంటున్నాయి. దీనిపై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. మీ వల్లనే యూరియా కొరత వచ్చిందంటే కాదు కాదు దీనికి కారణం మీరే అంటూ ఆరోపణల పర్వం కొనసాగిస్తున్నాయి.తెలంగాణ ప్రభుత్వం మాత్రం తమకు రైతులపై అంటే చిత్త శుద్ధి ఉందని, తొందరలోనే యూరియా కొరతను అధిగమనిస్తామని, ప్రతి ఒక్కరైతుకు సరిపడా యూరియాను పంపిణి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేస్తోంది. కేంద్ర ప్రభుత్వమే తెలంగాణ రాష్ట్రంపై చిన్నచూపు చూస్తూ సరిపడా యూరియా పంపించడం లేదని ఆరోపిస్తుంది. కానీ కేంద్ర ప్రభుత్వం దీనికి మరో విధంగా సమాధానం ఇస్తుంది. తెలంగాణకు రైతులందరికీ సరిపోను యూరియా పంపించామని, కావాలనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని రాజకీయం చేస్తుందని ఆరోపిస్తుంది. బీఆర్ఎస్ కూడా రైతులకు మద్దతుగా నిలుస్తోంది.

**వర్షాలను సైతం లెక్క చేయకుండా**

వ్యవసాయావసరాలకు అనుగుణం గా యూరియాను సరఫరా చేయడం లో అధికారులు విఫలమయ్యారు. ఫలితంగా రైతులు వర్షాలను సైతం లెక్క చేయకుండా పీఏసీఎస్ వద్ద తెల్లవారుజాము నుంచే పడిగాపులు గాస్తున్నారు. పీఏసీఎస్‌కు వచ్చిన యూరియాను పోలీసు బందోబస్తు మధ్య పంపిణీ చేయడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. అన్నదాతలకు సరిపడా యూరియా అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆ పార్టీ నాయకులు ఆందోళనలు చేపడుతున్నారు. ఏదేమైనా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పంటలు కాపాడుకోవాలంటే యూరియా అవసరం ఎంతైనా ఉంది. రైతుల గోడును పట్టించుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యను పరిష్కరించాలని పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు.సాగు విస్తీర్ణం తెలంగాణలో ఒక కోటి 32 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పంట సాగు అవుతోంది. రాష్ట్ర అవసరాలు తీరాలంటే కనీసం 12 లక్షలమెట్రిక్ టన్నులయూరియా అవసరం అని ఒక అంచనా. ఐతే ఈ వానాకాలానికి గాను 10 లక్షల 40వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తే సరిపోతుందని ఓ లెక్క గట్టి కేంద్రాన్ని అడిగింది రాష్ట్రం. కేంద్రం తన వద్ద ఉన్న స్టాక్ ఎంతో చూసుకుని ఈ వర్షాకాలానికి 9 లక్షల 80 వేల మెట్రిక్ టన్నుల యూరియా ఇస్తామని హామీ ఇచ్చింది. ఇందులో ఈ ఆగస్ట్ నాటికి 8 లక్షల 30వేల మెట్రిక్ టన్నుల యూరియా తెలంగాణకు రావాల్సి ఉంది. కాని,ఇప్పటి వరకు అందింది మాత్రం 5 లక్షల 32వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే!

**రైతన్నల ధర్నా.. రోడ్డుపై వాహనాలు నిలిపివేత**

నల్లగొండ జిల్లాలో రైతాంగాన్ని యూరియా కొరత తీవ్రంగా వేధిస్తోంది. అవసరం ఉన్న రైతులందరికీ యూరియాను అందించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పెద్దవూర మండల కేంద్రంలో కోదాడ-జడ్చర్ల హైవే పై రైతులు రాస్తారోకో చేశారు.వేల రూపాయలను ఖర్చుపెట్టి వరిసాగు చేస్తే సకాలంలో యూరియా వేస్తేనే పంట దిగుబడి వస్తుందని రైతులు చెబుతున్నారు. యూరియా కోసం గంటల కొద్దీ క్యూలో నిలబడాల్సిన దుస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులందరికీ యూరియా అందించే వరకు ఆందోళనను విరమించేది లేదని రైతులు హెచ్చరించారు. హైవేపై రైతులు రాస్తారోకో చేయడం తో రోడ్డు కిరువైపులా భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు రైతులకు నచ్చజెప్పి ఆందోళనను విరవింపజేశారు.

# గోదావరి ఉగ్రరూపం

- ఆదిలాబాద్, నిర్మల్ సహా అనేక జిల్లాల్లో వరద ముప్పు
- కోతకు గురైన రోడ్లు. ముంపునకు గురైన గ్రామాలు
- లోతట్టు ప్రాంతాలు జలమయం.. గ్రామాల మధ్య రాకపోకలు బంద్
- కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద ప్రమాద హెచ్చరికలు జారీ!
- మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా భారీ ప్రవాహం
- రాష్ట్రంలో ప్రధాన ప్రాజెక్టులకు భారీ వరద



**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :**

తెలంగాణ,మహారాష్ట్ర,ఛత్తీస్ గఢ్‌ల లో కురుస్తున్న భారీ వర్షాల కారణం గా గోదావరి నదికి వరద పోటెత్తింది. దీంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్, మేడిగడ్డ బ్యారేజీ వంటి ప్రధాన ప్రాజెక్టులు భారీ ప్రవాహాన్ని ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితి కారణంగా ఆదిలాబాద్, నిర్మల్ సహా అనేక జిల్లాల్లో వరద ముప్పు పెరిగింది. లోతట్టు ప్రాంతాలు జలమయం అవుతుండగా అనేక గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. పంట పొలాలు మునిగిపోయాయి. దీంతో అధికారులు అప్రమత్తంగా ఉన్నారు.

**కోతకు గురైన రోడ్లు.. ముంపునకు గురైన గ్రామాలు**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్న వర్షాలు నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో తీవ్ర అంతరాయం కలిగించాయి. నిర్మల్ నుంచి ఆదిలాబాద్ వెళ్లే పాత జాతీయ రహదారి సహా అనేక రోడ్లు కొట్టుకుపోయాయి. బాసర, సారంగాపూర్, సోన్ మండలాల్లో రవాణా నిలిచిపోయింది. స్వర్ణ వాగు వంటి వాగులు పొంగిపొర్లడంతో బిద్రెల్లి, జామ్, మాధాపూర్ వంటి గ్రామాలతో సంబంధాలు తెగిపోయాయి. గోదావరి, దాని ఉపనదుల వెంట ఉన్న పంట పొలాలు మునిగిపోయాయి. భారీగా పంట నష్టం వాటిల్లిందని తెలుస్తోంది పంటలు మునిగిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో అయోమయం లో పడిపోయారు.

**కాళేశ్వరం వద్ద ప్రమాద హెచ్చరికలు**

కాళేశ్వరం వద్ద గోదావరి ఉగ్రరూపంతో ప్రవహిస్తోంది. పుష్కర ఘాట్ వద్ద నీటిమట్టం 12.50 మీటర్లకు చేరుకుంది. ఇది మొదటి ప్రమాద హెచ్చరిక స్థాయి (12.210 మీటర్లు)ని దాటి, ప్రమాద స్థాయి (13.46 మీటర్లు)కి చేరువలో ఉంది. అధికారులు అప్రమత్తమై వరద హెచ్చరికలు జారీ చేశారు. నదిలోకి నీరు పోటెత్తడంతో పుష్కర ఘాట్లు, ప్రైవేట్ లాడ్జిలు, వ్యవసాయ భూములు నీటమునిగాయి.

**మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా భారీ ప్రవాహం**

మేడిగడ్డ బ్యారేజీ వద్ద కూడా భారీ ప్రవాహం కొనసాగుతోంది. ఇన్‌ఫ్లో, ఔట్ ఫ్లో 9,71,880 క్యూసెక్కులుగా ఉంది. బ్యారేజీ పూర్తి స్థాయి నీటిమట్టం 100 మీటర్లకు దగ్గరగా ఉండటంతో, మొత్తం 85 గేట్లను తెరిచి నీటిని విడుదల చేస్తున్నారు. మంజీరా నది కూడా ఉప్పొంగి ప్రవహిస్తోంది, దీంతో నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో వరద ముప్పు పెరిగింది.నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 54,200 క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా, 43,286 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో బోధన్ మండలం ఖండగం, హంగర్గా వంటి గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. భద్రాద్రి కొత్తగూడెం, ఆదిలా బాద్, నిర్మల్ జిల్లాల్లోని అధికారులు హై అలర్ట్‌లో ఉన్నారు. సహాయక శిబిరాలను ఏర్పాటు చేసి, ప్రజలకు సహాయం అందిస్తున్నారు. ఎగువ ప్రాంతాల నుంచి ప్రాణహిత, ఇంద్రావతి, తాళిపేరు వంటి ఉపనదుల నుంచి ప్రవాహం పెరిగే అవకాశం ఉండటంతో అధికారులు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు.

# తీరనున్న యూరియా కష్టాలు

- ఫలించిన రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల వెల్లడి



**హైదరాబాద్- నీలగిరివార్త :**

యూరియా కోసం ఎదురు చూస్తోన్న రైతులకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు శుభవార్త చెప్పారు. యూరియా సరఫరా కోసం రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలు ఫలిస్తున్నాయని.. ఇందులో భాగంగానే వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని తెలిపారు. 2025, సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, ధామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా వస్తుందని చెప్పారు. పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకుంటుందని.. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని తెలిపారు. గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షం కురిసిన విషయం తెలిసిందే. ఈ వర్షానికి రాష్ట్రంలోని చాలా జిల్లాలో తీవ్రంగా పంట దెబ్బతిన్నది. ఈ క్రమంలో శక్రవారం సాయంత్రంలోగా పంట నష్టంపై సమగ్ర నివేదిక అందించాలని అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. బృందాలుగా ఏర్పడి జిల్లాలలో పర్యటించి, పంట నష్టం వివరాలను సేకరించాలని అధికారులకు సూచించారు. ఈ మేరకు వరద ప్రభావిత జిల్లా కలెక్టర్లతోమంత్రి తుమ్మల మాట్లాడారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా సాయంత్రం వరదల పంట నష్టంపై సమావేశం నిర్వహిస్తారని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

# మెరుగైన బోధన దిశగా ప్రమాణాలు

మొదటిపేజీ తరువాయి..

జవాబుదారీతనం కోసం ఒకే విభాగం కింద ఉండాలన్నారు. మధ్యాహ్న భోజన పథకం బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని.. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని తెలిపారు. కంటైనర్లపై సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సూచించారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు.అవసరమైతే కాంట్రాక్టు పద్ధతిలో వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. కం-టైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని.. కంటైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సీఎం సూచించారు. విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాక పెట్టుబడిగా చూస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లతో పాటు విద్యా రంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారని సీఎం తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసియా టెక్నాలజీ హబ్‌గా విశాఖ

మొదటిపేజీ తరువాయి..

జీఎస్డీపీ వచ్చే రాష్ట్రం ఏపీ మాత్రమే అని వివరించారు. హార్టికల్చర్, లైవ్ స్టాక్, ఆక్వాకల్చర్ రంగాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉంది. దేశంలోని పండ్ల ఉత్పత్తుల్లో 25 శాతం ఏపీ నుంచే ఉన్నాయి. రాష్ట్రంలో 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వాకల్చర్ కొనసాగుతోంది. రైస్‌బౌల్ ఆఫ్ ఇండియాగా ఆంధ్రప్రదేశ్ ప్రసిద్ధి గాంచింది. ఆక్వా, కోడిగుడ్ల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉంది. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ ప్రాసెసింగ్ పార్కులు ఉన్నాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ప్రథమ స్థానంలో ఉన్నాం. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. రాష్ట్రంలో ఇప్పటికే 85 శాతం రిజర్వాయర్లు నిండాయి. ఏపీలో కోల్డ్ స్టోరేజీల సామర్థ్యం 17 లక్షల మెట్రిక్ టన్నులకు చేరింది. ప్రతి 50 కిలోమీటర్లకు ఒక పోర్టు చొప్పున 20 పోర్టులు నిర్మిస్తాం. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఎంఎస్ఎంఈ పార్కు నిర్మిస్తామని చంద్రబాబు చెప్పారు. మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ ఎంపిక కావడం రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని సీఎం తెలిపారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, చెన్నై వంటి మెట్రో నగరాలతో పోటీ- పడుతూ విశాఖ మహిళలకు సురక్షిత చిరునామాగా మారిందని పేర్కొన్నారు.

# లంబాడీలు ఎస్టీలా? కాదా?

మొదటిపేజీ తరువాయి..

ఆశ్రయించా రు. పిటిషనర్ల తరపున సుప్రీం కోర్టులో సీనియర్ అడ్వకేట్ అల్లంకి రమేష్ పిటిషన్ దాఖలు చేశారు. బంజారా, లంబాడాలు, సుగాలీలు గిరిజనులు కారని, 1976 వరకు ఉమ్మడి ఏపీలోని తెలంగాణ జిల్లాల్లో వారిని ఎస్టీలుగా పరిగణించలేదని, ఇతర రాష్ట్రాల నుంచి వారు తెలంగాణకు వచ్చి, అప్పటి నుంచి గిరిజనుల హక్కులను కొల్లగొడుతున్నారని పిటిషనర్లు తమ పిటిషన్ లో పేర్కొన్నారు. వాస్తవానికి మొదట బంజారా, లంబాడా, సుగాలీలు బిసి జాబితాలో ఉన్నారని కోర్టులో వేసిన పిటిషన్ లో తెలిపారు. పిటిషన్ విచారణ జరిపిన సుప్రీంకోర్టు జస్టిస్ జే కే మహేశ్వరి, జస్టిస్ బిష్ణోయ్ ధర్మాసనం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. పూర్తి వివరాలతో రిజైండర్ దాఖలు చెయ్యాలని ఆదేశాలు జారీ చేసింది.

# స్కాలర్‌షిప్‌లు వెంటనే విడుదల చేయాలి

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిజాం కాలేజీ విద్యార్థిని సుమన్ ఎక్స్ వేదికగా కేటీఆర్‌కు అభ్యర్థన చేయగా ఆయన ఈ విధంగా స్పందించారు. ఇటీవలే నేను నిజాం కాలేజీ నుంచి డిగ్రీ పూర్తి చేశాను. టీసీ తీసుకునేందుకు వెళ్తే ఆర్టీఎఫ్ రూ. 28 వేలు, ఎంటీఎఫ్ 14 వేలు చెల్లించాలని అడిగారు. ఇప్పటి వరకు తమకు ఫైనల్ ఇయర్ స్కాలర్‌షిప్ చెల్లించలేదు. మాది మధ్య తరగతి కుటుంబం. దయచేసి తక్షణమే స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలని కోరుతున్నట్లు సుమన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ అంశాన్ని తన దృష్టికి తీసుకొచ్చినందుకు థ్యాంక్యూ చెప్పారు కేటీఆర్.

# నేటి నుంచి అసెంబ్లీ

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్)- రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య హాజరయ్యారు. హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, మహేష్ భగవత్, విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్,రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజి- కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్- కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డిలు హాజరయ్యారు.

# జిఎస్టీ రేట్ రేషనైలేజేషన్‌తో రెవెన్యూపై ప్రభావం

మొదటిపేజీ తరువాయి..

తీసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. జీఎస్టీ సంస్కరణలతో తెలంగాణ రాష్ట్రానికి రూ.7వేల కోట్లు నష్టం వస్తుందని అంచనా ఉన్నట్లు మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. దిల్లీలో జరిగిన 'జీఎస్టీ సంస్కరణలపై ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రాల సమావేశం'లో ఆయన పాల్గొన్నారు. తెలంగాణ తరఫున భట్టి విక్రమార్క హాజరుకాగా.. తమిళనాడు, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్, ఝార్ఖండ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల ఆర్థిక మంత్రులు హాజరయ్యారు. జీఎస్టీ సంస్కరణలతో కలిగే నష్టానికి పరిహారం చెల్లించాలని ఈ సందర్భంగా మంత్రులు డిమాండ్ చేశారు. కొత్త జీఎస్టీ ప్రతిపాదనలతో మొత్తంగా రూ.2లక్షల కోట్ల వరకు నష్టం వాటిల్లుతుందని అంచనా వేశారు. జీఎస్టీ కౌన్సిల్ భేటీలో తమ ప్రతిపాదనలు సమర్పిస్తామని చెప్పారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
శనివారం 30.08.2025



## పోషకాహార లోపాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించిన డాక్టర్ భగీరది

- కేజీబివి ని సందర్శించిన జిల్లా ఎన్ సి డి సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భగీరది

**నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 28**

తర్లుపాడు మండల పరిధిలోని కలుజువ్వలపాడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను, జిల్లా ఎన్.సి.డి.సి.డి ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.భాగీరథి గారు,జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డా.అనిల్ సందర్శించారు. విద్యార్థినులకు పోషకాహార లోపాల వల్ల కలిగే నష్టాలు,రక్తహీనత,వ్యక్తిగత పరిశుభ్రత, ఫ్లోరైడ్ నీరు వల్ల కలిగే సమస్యలు,పళ్ళు తోముకునే విధానం మొదలగు అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.తదుపరి క్లినికల్ సైకాలజిస్ట్ ఏడుకొండలు. పిల్లలకి మానసిక ఆరోగ్యం సరిగా లేకుంటే కలిగే దుష్ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది.అనంతరం పిల్లలకి కాల్షియం టాబ్లెట్స్, విటమిన్ సి టాబ్లెట్స్ అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.సోని,స్కూల్ ప్రిన్సిపాల్ మారుతీదేవి, సోషియల్ వర్కర్ అనిల్,స్కూల్ యాజమాన్యం పాల్గొనడం జరిగింది.




## ప్రమాద స్థాయికి చేరిన కోనాం నీటిమట్టం 200 క్యూసెక్కులు నీటి విడుదల

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని కోనాం నీటిమట్టం ప్రమాద స్థాయికి చేరడంతో ఒక గేట్ ద్వారా 200 క్యూసెక్కుల నీరును గడ్డలోకి విడుదల చేస్తున్నారు. కోనాం జలాశయం పూర్తి స్థాయి నీటి మట్టం 101.25 గాను ప్రస్తుతం 99.60 మీటర్లగా ఉన్నది. జలా సాయానికి ఇన్ ఫ్లో 260 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా ఒక గేటు ద్వారా 200 కుసుక్యులు నీరు నదిలోనికి విడిచి పెడుతున్నారు.

నీటిమట్టం పెరుగుతున్న కొలది మిగిలిన గేట్లు ద్వారా దిగువనకు మరింత నీరు విడిచిపెట్టడం జరుగుతుందని, నది పరివాహక ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ జలాశయ ఇన్చార్జి ఏఈ నారాయణరావు దొర తెలిపారు



## డాక్టర్ ప్రీతం కుమార్‌తో నాగారం ఎస్సీ నాయకుల సౌజన్య సమావేశం

**నాగారం నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 29**

ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ప్రీతం కుమార్‌ను నాగారం ఎస్సీ కాలనీ అధ్యక్షులు కిష్టిగారి లింగం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పంగ బాబురావు, ఎర్ర వామన్ రావు తదితర నాయకులు పాల్గొన్నారు. నాగారం ఎస్సీ కాలనీ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పనపై విస్తృతంగా చర్చించారు. డాక్టర్ ప్రీతం కుమార్, కాలనీ నాయకులు లేవనెత్తిన సమస్యలను శ్రద్ధగా ఆలోచించి, వాటి పరిష్కారానికి ఎస్సీ కార్పొరేషన్ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ భేటీ సౌహార్దపూర్ణ వాతావరణంలో జరిగి, కాలనీ అభివృద్ధికి కొత్త దిశను సూచించింది



## సీఎంను కలిసిన జవహర్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ కెఎస్ జవహర్ మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషనర్ కు సంబంధించిన పలు అంశాలను చర్చించారు. జవహర్ మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో ఉన్నటువంటి దళితులకి సంక్షేమ కార్యక్రమాలు అదేవిధంగా విద్యా ఆరోగ్యాన్ని సంబంధించి అంశాలు రావటం లేదని దానికి ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయవలసిందిగా కోరటం లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ యువత ఎవరైతే ఉన్నారో చర్మకారువృత్తి మీద ఆధారపడినటువంటి వాళ్లకి సెంట్రల్ ఫుట్వేర్ ఇండస్ట్రీస్ నుంచి ట్రైనింగ్ తీసుకొని స్కిల్ డెవలప్మెంట్ అభివృద్ధి చేసి వారికి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ తరగతులు శిక్షణ ఇవ్వాల్సినదిగా కోరడం రాష్ట్రంలో ఉన్నటువంటి దళితులు ఏదైతే ప్రధానంగా ఎట్రోసిటీ గాని అదే విధంగా ల్యాండ్ విషయంలో గాని ఉన్నటువంటి సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించాలని కోరడం జరిగిందని జవహర్ తెలిపారు.



# గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను తయారు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం: మధుయాష్కి గౌడ్

- అడ్వెంచర్ క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం అందించేలా ప్రభుత్వంతో మాట్లాడతా
- నేషనల్ స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్ కార్యక్రమంలో మధుయాష్కీ గౌడ్
- అడ్వెంచర్ క్రీడాకారులకు అవార్డుల ప్రధానం

**హయత్ నగర్ నీలగిరి వార్త**

**(అగస్టు 29):**

గ్రామీణ స్థాయి నుంచి క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ పేర్కొన్నారు. మేరా యువ భారత్ ఆధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలను శుక్రవారం హయత్ నగర్ లోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తూ క్రీడలు, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అధిక నిధులు ఖర్చు పెడుతుందని వివరించారు. గత బి ఆర్ ఎస్ పాలనలో క్రీడలు, క్రీడాకారులను నిర్లక్ష్యానికి గురి చేశారని పేర్కొన్నారు. ఎవరెస్ట్ ఎక్కిన యువకుడు తుకారాంకు గత ప్రభుత్వం ప్రోత్సాహంకం ఇవ్వకుండా అవమానం చేసిందని, అతను ఆత్మహత్యాయత్నాన్ని కూడా ప్రయత్నించడం బాధాకరమన్నారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో క్రీడాకారులకు అన్యాయం జరగదు అన్నారు. అడ్వెంచర్ క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేలా క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. యువతను క్రీడలను వైపు మళ్లించడం ద్వారా .. మత్తు పానీయాలు లాంటి చెడు వ్యసనాలకు దూరం చేయవచ్చునని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం క్రీడా కేంద్రాల పేర్లు మార్చింది తప్ప నిధులను కేటాయించలేదని పేర్కొన్నారు. పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ తో కలిసి గ్రామీణ స్థాయిలో స్పోర్ట్స్ స్టేడియాలు, క్రీడా పరికరాలు కల్పించాల్సిన అవసరం ఉందని, ఈ దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అడ్వెంచర్ క్రీడలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు అవార్డులను ప్రధానం చేసి అభినందించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ టి. ఐజయ్య, అబ్దుల్లాపూర్మెట్ ఎంపీడీవో శ్రీవాణి, అడ్వెంచర్ క్లబ్ ఆఫ్ తెలంగాణ సెక్రెటరీ రంగారావు, మేరా యువ భారత్ జిల్లా అకౌంట్ ఆఫీసర్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.






# రోడ్లపై బోర్డులు ప్రయాణికులకు పాట్లు

చోడవరం లో ట్రాఫిక్ సమస్యలు

స్పందించని అధికారులు రెచ్చిపోతున్న వ్యాపారస్తులు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

దిన దినాభివృద్ధి చెందుతున్న చోడవరంలో వ్యాపారస్తులు రోడ్లపై బోర్డ్లు పెట్టడంతో ప్రాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నాలుగైదు మండలాలకు కూడలి కేంద్రమైన చోడవరంలో నిత్యం జన సంసారం అధికంగా ఉంటుంది అదే కాకుండా వాహన చోధకులు అధిక శాతం ప్రయాణాలు చేస్తుంటారు. దీంతో రహదారులు కిటకిటలాడుతుంటాయి. వ్యాపారస్తులు బోర్డులను పక్కన పెట్టుకోకుండా రోడ్డుపై పెట్టడంతో, దుకాణాలకు వెళ్లిన వాహనదారులు తమ వాహనాలు పార్కింగ్ చేసుకునే వీలు లేకుండా పోతుంది. దీంతో రోడ్లపైనే వాహనాలు నిలుపుదల చేసుకునే దుస్థితి నెలకొంది. ప్రధాన రహదారి రోడ్ల మార్జిన్ లపై వ్యాపారస్తులు తమ దుకాణాలకు సంబంధించిన బోర్డులను పెట్టి ఆక్రమిస్తున్నారు దీంతో వాహనాలు వెళుతున్న సమయంలో పక్కకు వెళ్లేందుకు కూడా వీలు లేకుండా పోతుంది. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు కానీ పోలీసులు సైతం స్పందించడం లేదనే ఆరోపణలు లేకపోలేదు.

ఒక వైపు రోడ్లపై గుంతలు, ఇటీవల కురిసిన వర్షాలకు కల్వర్టులు కొట్టుకుపోవడం కొన్ని ప్రాంతాలలో రాకపోకలు నిలిచిపోయాయి దీంతో ప్రతి ఒక్కరు చోడవరం వైపునుండే ప్రయాణాలు సాగిస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా షాపు ముందు షాపులకు సంబంధించిన ప్రచార బోర్డులను పెడుతున్నారు. ప్రధాన రోడ్డు పైనే ద్విచక్ర వాహనాలు ఆటోలు నిలుపుదల చేస్తున్నారు.విశాఖపట్నం నుండి పాడేరు వెళ్ళడానికి పాత బస్టాండ్ చీడికాడ రోడ్డు వైపు బస్సులు జీపులు వెళ్లడంతో ఆ ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయని,ఉద్యోగస్తులు విద్యార్థులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. కొత్తూరు నాలుగు రోడ్లు జంక్షన్ నుండి ప్రభుత్వ ఆసుపత్రి కి వెళ్ళడానికి 108 కి అంతరాయం కలుగుతుందని ఆ సిబ్బంది చెపుతున్నారు. నడిచి వెళ్లే బాటసారిలకు ఇబ్బంది పడుతున్నామని చెబుతున్నారు. ఈ సమస్యపై చోడవరం సర్కిల్ ఇన్స్పెక్టర్. సి ఎ. అప్పలరాజు దృష్టికి తీసుకెళ్లగా వినాయకుడి నవరాత్రుల సందర్భంగా సిబ్బంది సమస్య ఏర్పడింది, ఉత్సవాల సందర్భంగా సిబ్బందిని పంపడం వలన సిబ్బంది కొరత ఏర్పడుతుంది నవరాత్రులు పూర్తయిన వెంటనే ఈ సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.




## శ్రీనివాసరావు కు ప్రతిష్టాత్మక తెలుగు భాషా పురస్కారం

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



అనకాపల్లి జిల్లా చోడవరం కు చెందిన సుప్రసిద్ధ కథ, నవలా రచయిత, నాటకకర్త, సినీ రచయిత డాక్టర్ చింతకింది శ్రీనివాసరావు సుప్రసిద్ధ ప్రతిష్టాత్మక గిడుగు రామమూర్తి తెలుగు భాషా పురస్కారాన్ని శుక్రవారం అందుకున్నారు. విశాఖ లోని వుడా చిల్డ్రన్స్ థియేటర్ లో రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవంలో ఆయన ఈ అవార్డును ఏపీ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ చేతులు మీదుగా అందుకున్నారు. డాక్టర్ చింతకింది శ్రీనివాసరావు కళింగాంధ్ర తెలుగు మాండలికాన్ని తన కథలు, నవలల ద్వారా ఖండాంతరాలకు వ్యాప్తి చేశారు. ఆయన రచనలు సరళమైన భాషలో సాగుతూ, ... ఉత్తరాంధ్ర అక్షర సౌరభాలను వెదజల్లుతుంటాయి.

దాలప్పతీర్థం, కప్పస్తంభం, కాన్పులదిబ్బ తదితర కథా సంపుటాలు ఆయన రచనా వైదుష్యానికి మచ్చుతునకలు. నంది పురస్కారం, ప్రభుత్వ ఉగాది పురస్కారం, చాసో, రావిశాస్త్రి పురస్కారాలు సహా ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఇప్పుడీ గిడుగు తెలుగు భాషా పురస్కారం ఆయన అక్షర వ్యవసాయానికి దక్కిన మరో గౌరవంగా భావించవచ్చు. ఆయనకు ఈ గౌరవం దక్కడం పట్ల తెలుగు సాహితీరంగ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రమాదాలు జరగకుండా గోడ నిర్మాణం

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

వంతెన కుంగిపోవడంతో ప్రమాదాల నివారణకు రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మించారు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కట్టవాని అగ్రహారం వద్ద రెండు మండలాలకు అనుసంధానంగా నిర్మించిన వంతెన ఇటీవల వర్షాలకు కుంగిపోయిన విషయం తెలిసింది. దీంతో చీడికాడ తహసిల్దార్ కిషోర్ లింకన్, చీడికాడ ఎస్సై బి సతీష్ వంతెన పై రాకపోకలు నిలిపివేస్తూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడమే కాకుండా రెండు వైపులా మట్టితో అడ్డంగా కుప్పలు వేయించారు. ఇటీవల పడుతున్న వర్షాలకు మట్టి కొట్టుకుపోవడంతో వంతెన కుంగిపోయిన విషయం తెలియని వాహనదారులు ప్రయాణిస్తారని భావించి ప్రమాదాల నివారణకు వంతెన వైపు వెళ్లకుండా రోడ్డుకు అడ్డంగా గోడను నిర్మించారు. గోడ నిర్మించడం వల్ల తెలియని వారు వచ్చిన ప్రమాదాలు జరగవని అందుకే గోడ నిర్మాణం జరిగిందని గ్రామానికి చెందిన టిడిపి నేత భీమరాజు విలేకరులకు తెలిపారు.



నీలగిరివార్త
సంపాదకీయం

# రైతులకు దెబ్బమీద దెబ్బ

ఇప్పటికే యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడ్డ రైతులపై దెబ్బమీద దెబ్బ అన్నట్లుగా అకాల వర్షాలు తీవ్రంగా దెబ్బతీసాయి. పలు జిల్లాల్లో విపరీతమైన భారీ వర్షాలతో పంటలన్నీ నీటమునిగాయి. వేసిన పంటలన్నీ నీటి పాలయ్యాయి. పెట్టుబడులు పూర్తిగా తుడిచి పెట్టుకు పోయాయి. అనేక జిల్లాల్లో రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. ఉత్తకాది రాష్ట్రాల్లోనూ ఇలాగే ఉంది. వరదలు వచ్చిన ప్రతిసారీ పంటనష్టం సకాలంలో అందడం లేదు. ప్రభుత్వం నష్టం అంచనా వేసి ఇచ్చే అరకొర పరిహారం కూడా ఎప్పుడు అందుతుందో తెలియదు. ఇకపోతే యూరియా సమస్య ఇప్పటికీ పరిష్కారం కాలేదు. దీనిని బట్టి రైతులు ఎంతగా ఇబ్బంది పడుతున్నారో అర్థం చేసు కోవచ్చు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నంత మాత్రాన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టడం తగదు. బిజెపి నేతలు కూడా స్థానిక సమస్యపై చర్చించకుండా ఇక్కడి ప్రభుత్వంపైనే నిందలు వేసి చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వం పలుమార్లు విన్నవించినా పెద్దగా స్పందించలేదు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయించిన ఎరువులు కోటాను పరిశీలిస్తే తెలంగాణపై కొంత పక్షపాతం చూపిస్తున్నట్టుగానే కనిపిస్తోంది. ఈ సంవత్సరం పంటల సేద్యం పెరగవచ్చుననే దృష్టితో రాష్ట్రం 20 లక్షల మెట్రిక్ టన్నులు కేటాయించాలని కోరితే, రాష్ట్రానికేంద్రం కేటాయించింది 9.80 లక్షల టన్నులు మాత్రమే. ఆగస్టు ఆఖరినాటికి 8.30 లక్షల టన్నులు సరఫరా చేయాల్సిఉండగా ఈనెల ఆఖరికి వచ్చింది 5.66 లక్షల టన్నులు మాత్రమే. ఆ వివరాలు వ్యవసాయశాఖ మంత్రి పత్రికా ముఖంగా వివరించారు. ఇంకా సుమారు 3 లక్షల టన్నుల లోటు ఉండటం.. సకాలంలో కేంద్రం సరఫరా చేయకపోవటంతో రాష్ట్రవ్యాప్తంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. ఎప్పటికప్పుడు వస్తున్న ఎరువులను మానిటరింగ్ చేస్తూ యూరియాను డిమాండ్ ఉన్న ప్రాంతానికి పంపిస్తున్నామని, రైతులు ఎరువులు దొరకవని ఆందోళన చెందనవసరం లేదని ప్రభుత్వంప్రకటించింది. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ నాయకులు.. పాలకుల వైఫల్యమే అంటూ, ఎరువులు సరఫరా చేయలేని చేతకాని ప్రభుత్వాలంటూ విమర్శనాస్త్రాలు గుప్పిస్తున్నారు. విమర్శలు, మాటలు పక్కకుపెట్టి యుద్ధప్రాతిపదికన ఎరువులు సరఫరా జరిగేలా చూడమని రైతులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. నిజానిజాలు పరిశీలించకుండా రాష్ట్రంలో ఒకరిపై ఒకరు రాజకీయ విమర్శలు చేసుకుంటున్నారు. రైతులు రాత్రింబవళ్లు సహకార బ్యాంకు గోదాముల వద్ద క్యూలైన్లో ఉంటూ.. పట్టా పాస్ బుక్కులు, చివరికి చెప్పులు కూడా క్యూలైన్లులో పెడుతూ, లైన్ లో ఘర్షణలు పడుతూ, కొన్నిచోట్ల లాఠీచార్జీలు జరిగిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎందుకు ఈ పరిస్థితి వచ్చింది? దీనికి బాధ్యులు ఎవరన్నది ఆలోచించాలి. రాష్ట్రాలకు యూరియా కేటాయింపులు, సరఫరా పూర్తిగా కేంద్ర ఎరువులు, రసాయనాల మంత్రిత్వ శాఖ పరిధిలో ఉంటాయి. రాష్ట్రం గత ఏడాది వేసిన పంటలను దృష్టిలో పెట్టుకుని 10 శాతం విస్తీర్ణం పెరుగుతుందని అంచనా వేస్తూ కేంద్ర ప్రభుత్వానికి ఖరీఫ్ సీజన్ రాకముందే ప్రణాళిక రూపొందించి, 20 లక్షల మెట్రిక్ టన్నులు ఎరువులు కావాలని కేంద్రాన్ని కోరింది. గతంలో ఇచ్చిన 2 లక్షల టన్నులు ఇప్పటికే రాష్ట్రం వద్ద నిల్వలు ఉన్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు. ఎప్పటికప్పుడు పంపుతున్నామని.. రూ. 80,000 కోట్లు సబ్సిడీ భరించామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. యూరియాపై ప్రభుత్వం భరిస్తున్న సబ్సిడీ ఎక్కువగా ఉంది. ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవాలి. చైనా నుంచే 20 శాతం దిగుమతి చేసుకోవాలి. సబ్సిడీని తగ్గించుకొనే ఎత్తులో భాగంగా తక్కువలో తెప్పించుకొనే ప్రయత్నం చేస్తుందని

కేంద్రంపై విమర్శలు ఉన్నాయి. ఏదేమైనా అన్నదాతలకు అగచాట్లు- తప్పట్లేదు. ప్రస్తుతం వేసిన పంటలకు 15 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం ఉందని రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రభుత్వాన్ని కోరుతోంది. దాంతో డిమాండు ఎక్కువగా ఉండి.. సరఫరా తక్కువగా ఉండటంతో.. పంపిణీ కేంద్రాల దగ్గర వేకువ జాము నుంచే పడిగాపులు కాస్తున్నప్పటికీ సరుకు కొంతమందికే అందటంతో ఆందోళన మొదలయ్యింది. డిమాండును అడ్డుపెట్టుకొని పలుచోట్ల నల్ల బజారు విక్రయాలు యధేచ్ఛగా రూ.266 బస్తాను రూ. 400 వరకు అమ్ముతున్నారని విమర్శలు వస్తున్నాయి. పారిశ్రామిక అవసరాల కోసం వ్యవసాయ యూరియాను దారి మళ్ళిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. అతిగా రసాయన ఎరువుల వినియోగం, పంట మార్పిడి విధానం లేనందున నేలలో మంచి బ్యాక్టీరియా నశిస్తుంది. అతిగా నీరు పెట్టడం, ఎరువులు, రసాయనాలు వాడటం వల్ల భూసారం క్షీణిస్తుంది. రసాయన ఎరువులు, గుమ్మరిస్తే ఫల సాయం రెట్టింపు కాదు. దీనిపై రైతాంగంలో అవగాహన పెంచడంలో ప్రభుత్వాల వైఫల్యం.. మన ఆహార భద్రతనే ప్రమాదంలోనికి నడుతుంది. సాగు భూములను కాపాడుకోవాలంటే ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు నిర్వహిస్తూ, తగినంత పరిణామంలోనే ఎరువులు చల్లేలా అన్నదాతను చైతన్య పరచాలని భారత వ్యవసాయ పరిశోధన మండలి హెచ్చరించింది. అయితే మోడీ నేతృత్వంలోని కేందప్రభుత్వం ఇప్పటివరకు ఒక్కటంటే ఒక్క రైతు అనుకూల నిర్ణయం తీసుకోలేదు. అప్పుడప్పుడూ మద్దతు ధరలు పెంచడం తప్ప చేసిందేమీ లేదు. రైతుల సంఘాల నుంచి వ్యతిరేకతలు, ఆందోళనలు వస్తున్నా చర్చించడం లేదు. సాగుచట్టాలు తీసుకుని వచ్చాక అవి ఎందుకు మంచివో చెప్పలేక పోయింది. వాటిని రద్దుచేస్తున్న సమయంలోనూ ఎందుకు రద్దు చేస్తుందో చెప్పలేదు. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా జాతీయ సాగు విధానం తీసుకుని రావవడంలోనూ.. దేశీయంగా పంటలను ప్రోత్సహించడంలోనూ విఫలమయ్యింది. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న మోడీ పండించిన పంటలను కొనుగోలు చేసే దిక్కు లేకుండా చేసింది. దేశీయంగా పంటలు పండుతున్నా ఎగుమతులపై ఆంక్షలు విధిస్తున్నారు. దీంతో రైతులు పోరుబాట పడుతున్నారు. ఈ పరిస్థితి నుంచి బయటపడే విధానాలు రావాలి. అందుకు తగిన కృషి చేయాలి.

# యూరియా సరఫరాలో అరకొర కేటాయింపులు

## రైతుల అవస్థలు పట్టించుకోని ప్రభుత్వాలు

**అనురావతి,ఆగస్ట్29నీలగిరి వార్త ప్రతినిధి**

ఎరువులకు కొరత లేదని, త్వరలోనే యూరియా వచ్చేస్తుందని సర్కారు చెబుతుండగా పరిస్థితి అంత ఆశాజనకంగా ఏమీ లేదు. గత ఖరీఫ్ రాష్ట్రంలో 6.32 లక్షల టన్నుల యూరియా అమ్మకాలు జరిగాయి. 2025 ఖరీఎ÷-లో కేంద్రం 6.22 లక్షల టన్నులకు కేటాయింపు తగ్గించింది. ప్రభుత్వ గణాంకాల మేరకు... నెల వారీ అవసరాల మేరకు ఆగస్టుకు 4.67 లక్షల టన్నులు కావాలి. ఇప్పటికి 3.37 లక్షల టన్నులు వచ్చాయంటోంది. ప్రారంభ నిల్వలతో కలిపి 4.82 లక్షల టన్నులు అమ్ముడయ్యాయి. ఇంకా 1.52 లక్షల టన్నులు అందుబాటు-లో ఉన్నాయి. విజయనగరం, మన్యం, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, నెల్లూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఆగస్టుకు అవసరమైన యూరియాలో భారీ లోటు- నెలకొంది. మార్కెఫెడ్ తీసుకున్న 70 శాతం యూరియాను తమ గోదాములలో నిల్వపెట్టి బాగా ఇబ్బంది ఉన్న ప్రాంతాల్లోని ప్రాధమిక వ్యవసాయ పరపతి సంఘాలకు (పిఎసిఎస్), రైతు సేవా కేంద్రాలకు (ఆర్ఎస్) పంపుతామంటోంది. ఆ విధంగా పంపిన యూరియాలో అధిక భాగం స్థానిక అధికార కూటమి నాయకుల నియంత్రణలోకి వెళుతోంది. ఒక వైపు మార్కెట్లో యూరియా కనిపించకపోవడం మరోవైపు సహకార సంస్థలకు చేరిన ఎరువు సక్రమ పద్ధతిలో పంపిణీ జరగకపోవడంతో రైతులకు యూరియా అగచాట్లు- మరింత పెరిగాయి. రైతుల యూరియా కష్టాలను పరిష్కరించాల్సిన రాష్ట్ర టిడిపి కూటమి ప్రభుత్వం తన అనాలోచిత నిర్ణయాలతో మరిన్ని సమస్యలను సృష్టిస్తోంది. సబ్సిడీ భారాన్ని తగ్గించుకునేదాంట్లో భాగంగా యూరియా కేటాయింపులను తగ్గించిన కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రాని అవసరమైన యూరియాను సాధించే బదులు, ఇక్కడికి వచ్చిన ఎరువులో అత్యధిక వంతు తానే తీసుకొని రైతులకు పంపిణీ చేయ నిశ్చయించడంతో కొత్త సమస్య ముందుకొచ్చింది. కేంద్రం నుంచి ఎపికి దిగుమతవుతున్న యూరియాలో 70 శాతం మార్ఫెడ్కు, తతిమ్మా 30 శాతం ప్రైవేటు డీలర్లకు అంది. ప్రభుత్వ ఈ చర్యను ఎరువుల కంపెనీలు, డీలర్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. సరిగ్గా యూరియా కొరత తలెత్తిన సమయంలో సర్కార్ తన వాటా పెంచడంతో కంపెనీలు రాష్ట్రానికి యూరియాను దాదాపు బంద్ చేశాయి. తాము యూరియా వ్యాపారం చేయబోమని డీలర్లు మొరాయిస్తున్నారు. దాంతో మార్కెట్లో అమాంతం యూరియా కనిపించని విపత్కర పరిస్థితి నెలకొంది. ఈ పరిణామంతో యూరియా కొరత మరింత తీవ్రమై రైతుల్లో ఆందోళన అధికమైంది. యూరియా కొరతను ఎలాగొలా మేనేజ్ చేయాలన్న హడావుడిలో ఎపి ప్రభుత్వం ఎరువుల పంపిణీపై తనకు కలిగిన అధికారాన్ని ఉపయోగించింది. అరకొరగా ఎపికి వస్తున్న యూరియాలో 70 శాతాన్ని మార్ఫెడ్కు స్వాధీనం చేసి, తతిమ్మా 30 శాతాన్ని ప్రైవేట్ డీలర్లకు వాటా వేసింది. రాష్ట్రంలో ఎక్కడికి రైల్వే రేక్ లొచ్చినా మార్ఫెడ్, వ్యవసాయాధికారులు 70 శాతాన్ని స్వాధీనం చేసుకుంటున్నారు. కాగా ఎరువుల కంపెనీలు యూరియా డిమాండ్ను క్యాష్ చేసుకోవడం తెలిసిందే. ఇప్పుడు ప్రభుత్వం 70 శాతం యూరియాను తన ఖాతాలో వేసుకోవడంతో కంపెనీలు తమ లాభాలు పోతాయని రాష్ట్రానికి మొత్తానికే యూరియా సరఫరాను నిలిపేశాయని తెలిసింది. డీలర్లు కూడా తమకు యూరియా వద్దని తిరస్కరిస్తున్నాయని సమాచారం.

# ఉపరాష్ట్రపతి ఎన్నికలపై బిఆర్ఎస్ అనాసక్తి

## ఎన్నికకు దూరంగా ఉండాలనేయోచనలో పార్టీ?

**హైదరాబాద్,ఆగస్ట్29నీలగిరి వార్త ప్రతినిధి**

ఉప రా ష్ట్రపతి ఎన్నికల సమయం దదగ్గర పడుతున్నా విపక్ష బిఆర్ఎస్ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కాంగ్రెస్, ఎన్‌డిఎ కూటమిలకు తాము దూరమని ఇప్పటికే కెటిఆర్ ప్రకటించారు. ఈ రెండింటి వల్ల ఒరిగిందేమీ లేదని అంటోంది. దీనిని బట్టి చూస్తుంటే ఉప రాష్ట్రపతి ఎన్నికకు దూరంగా ఉండాల ని బిఆర్ఎస్ పార్టీ నిర్ణయించినట్లు తెలుస్తుంది. ఎన్నికల్లో పాల్గొనడం వల్ల వచ్చే ఉపయోగం ఏమీ లేదని కెటిఆర్ గట్టిగానే వాదిస్తున్నారు. దీంతో వచ్చే నెల 9న జరుగనున్న ఉపరాష్ట్రపతి ఎన్నకిలో ఎన్‌డిఎ అభ్య ర్థికి గానీ, విపక్షాల అభ్యర్థికి గానీ ఓటు వేయకుండా తటస్థంగా ఉండాలని పా ర్ట అధిష్టానం నిర్ణయించినట్లు సమాచారం. ఈ విషయంపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర నికి సెప్టెంబర్ 9లోపు ఎవరు 2 లక్షల టన్నుల ఎరువులు తీసుకువస్తా రో ఆ పార్టీ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి బిఆర్ ఎస్ మద్దతు ఇస్తుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తేల్చి చెప్పారు. అయితే ఇప్పటివరకు కెటిఆర్ డిమాండ్ పై కాంగ్రెస్ పార్టీ కానీ, బిజెపి పార్టీ స్పందించలేదు. నిజానికి యూరియా సమస్య కేంద్ర ప్రభుత్వం చేతుల్లో ఉంటుంది. దీనికి కాంగ్రెస్‌తో పెద్దగా సంబంధం లేదు. అందువల్ల అధికార పార్టీ యూరియా సరఫరా చేస్తే బిజెపికి మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. ఉపరాష్ట్రపతిగా ఉన్న జగదీప్ దన్‌ఖడ్ రాజీనామాతో ఇప్పుడు ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికలు జర గబోతున్నాయి. ఓటింగ్ విషయంలో బిఆర్ఎస్ వ్యూహం ఏంటనే విషయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఈ ఎన్నికలో పార్లమెంట్ ఉభయ సభల సభ్యులే ఓటర్లు. బిఆర్ఎస్‌ఉకు లోక్‌సభలో ప్రాతినిధ్యం లేదు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీకి రాజ్యసభలో వద్దిరాజు రవిచంద్ర, దీవకొండ దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, కె.ఆర్ సురేష్ రెడ్డిలు ఎంపీలుగా కొనసాగుతున్నారు. వీళ్లు ఎవరికి ఓటే స్తారనేది ఆసక్తికరంగా మారింది. 2022లో జరిగిన రాష్ట్రపతి ఎన్నికలలో ఎన్‌డిఎ కూటమి తరఫున ద్రౌపది ముర్ము, ఇండియా కూటమి తరఫున మాజీ కేంద్ర మంత్రి యశ్వంత్ సిన్హా పోటీ- చే యగా, అప్పుడు తెలంగాణ సిఎంగా ఉన్న కెసిఆర్ ఇండియా కూటమి అభ్యర్థి యశ్వంత్ సి న్హాకు మద్దతు ప్రకటించారు ప్రస్తుతం ఉప రాష్ట్రపతి ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్ ఎలాంటి వైఖరిని తీసుకోబో తున్నారన్నది చర్చనీయాంశంగా మారిం ది. బిజెపిలో బిఆర్ఎస్ పార్టీని విలీనం చే సేందుకు ప్రయత్నాలు జరిగాయనే ప్రచా రంఇటీ-వల విస్తృతంగా జరిగింది. ఇలాం టి సమయంలో ఎన్‌డిఎ అభ్యర్థికి మద్దతు ఇస్తే బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటే అనే అంటూ మరోసారి విలీన ప్రచారం తెర మీదికి వ చ్చే అవకాశం ఉంటుందని, ఒకవేళ విపక్షాల అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇస్తే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని సపోర్ట్ చేశారన్న ప్రచారం జరుగుతుందని పార్టీ అధి ష్టానం భావిస్తున్నట్లు- తెలుస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రాధాన్యతల కారణంగా ఎవరికి మద్దతు ఇచ్చినా సమస్య తలెత్తిందని, కాబట్టి ఉపరాష్ట్ర ఎన్నికలో తటస్థంగా ఉండడమే ఉత్తమం అని నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. కెటిఆర్ కూఆ తన సన్నిహితలు వద్ద ఇలాంటి వ్యాఖ్యలే చేశారని అంటున్నారు. అంతెందుకు బహిరంగంగా కూడా ఆయన ఇవే వ్యాఖ్యలు చేశారు. కాబట్టి ఉపరాష్ట్రపతి ఎన్నికకుదూరంగా ఉండడమే మంచిదనే అభిప్రాయంలో పార్టీ ఉంది.

# ఆయల్‌పామ్‌కు అనుకూల వాతావరణం

## - సాగు చేసే రైతులకు ప్రత్యేక ప్రోత్సాహం

**ఖమ్మం,ఆగస్ట్29నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్రంలో ఆయిల్ పాం సాగుకు అనుకూల వాతావరణం ఉందని, దీంతో జిల్లాలో రైతులను పెద్ద ఎత్తున ప్రోత్స హిస్తున్నారు. పంట పెట్టుబడులను తగ్గించే ప్రయత్నంలో భాగంగా అనేక జిల్లాల్లో ఆయిల్ పామ్‌కు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందచేస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా దీనిని కొనసాగిస్తోంది. ప్రత్యేకించి వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కూడా రైతులను ప్రోత్సహిస్తున్నారు. ఈ క్రమంలో రైతులకు పదేపదే ఇదే విషయం చెప్పి వారిని ఆయిల్ పామ్ సాగువైపు మళ్లేలా చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో రైతులు పెద్ద ఎత్తున సాగు చేసేందుకు ముందు కొచ్చారు. దీనికి సంబంధించి హార్టికల్చర్ శాఖ ఒక నివేదిక రూపొందించింది. ఖమ్మం, సిద్దిపేట, నిజామాబాద్ తదితర జిల్లాల్లో ఇప్పటికే సాగు చేపట్టారు. వాతారణంతో పాటు,నీటి లభ్యత కూడా ఎక్కువగా ఉందని అధికారులు అంచనాకు వచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్, ఖమ్మం,వరంగల్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఈ పంట సాగు చేసేందుకు అనుకూలంగా ఉంది. నూనె గింజల ఉత్పత్తికి ఉష్ణోగ్రతలు,సాగుకు అనుగుణంగా దిగుబడి ఇచ్చే నేలలు ఉన్నాయని అధికారులు వెల్లడించారు. ఫలితంగా రైతాంగం ఆయిల్ పాం సాగుకు ఆసక్తి చూపుతు న్నారు. ఎకరా వరి సాగయ్యే నీటితో మూడెకరాల పామాయిల్ పంట సాగవుతుందని, అంతర పంటలతో అధిక లాభాలు వస్తాయని చెబుతున్నారు. ఆయిల్ పాం సాగుపై మొదటి నుంచీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారు. ఎప్పటికప్పుడు అధికారులతో సమన్వయం చేస్తున్నారు. జిల్లాలో ఇప్పటివరకు వర్షాలు కురిసి నీరు సమృద్ధిగా ఉంటే వరి పండిస్తున్నారు. ఆయిల్ పాం ప్రత్నామ్నాయ పంట కానుంది. రాబోయే రెండేండ్లలో తెలంగాణ వ్యాప్తంగా 42,250 ఎకరాల్లో సాగుచేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టు కుంది. ఇప్పటికే 2,500 ఎకరాల్లో తెలంగాణ ఉద్యానవన శాఖ ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. మొత్తం 246 మండలాలు అనుకూలంగా ఉన్నట్లు సర్వేలో తేలింది. ఈ సాగు వల్ల రైతులను పంట మార్పిడి వైపు ప్రోత్సహించినట్లు అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.అందుకే దీనివైపు రైతులు మొగ్గు చూపేలా చేస్తోంది. ఖమ్మం, నిజామబాద్ లాంటి జిల్లాలు ప్రయోగాలకు ప్రసిద్ధం. ఇప్పటికైతే ఇక్కడ అడుగు పడలేదు. అయితే ఏదైనా పంటప్రయోగం జరగగాలంటే ఇక్కడి రైతులు ముందుకు వస్తారు. వ్యవసాయశాఖ ఈ మేరకు ఆయా జిల్లాల్లో అనుకూలంగా ఉన్న పరిస్థితులను అంచనా వేస్తున్నారు. ప్రోత్సాహం అందించడంతో పాటు సబ్సిడీ కూడా అందుతున్న కారణంగా ఆయిల్ పామ్ సాగు చేసేందుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆయిల్ పామ్ సాగు కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోంది. మొక్కదశ నుంచి మార్కెటింగ్ వరకు అన్ని రకాలుగా సాయం చేయనుంది. రైతులకు మొక్కను రూ.25లకే అందిస్తారు. మొక్కలను కూడా ఉపాధిహామీ పథకం కింద అధికారులు నాటించనున్నారు. మొక్కలను పెంచడానికి ఈ ప్రాంతంలోనే అధికారులు నర్సరీని కూడా ఏర్పాటు చేయనున్నారు. సబ్సిడీపై వారికి డ్రిప్ పరికరాలు ఇవ్వనున్నారు. మార్కెట్ సౌకర్యం కల్పించేందుకు జైపూర్ వద్ద ఆయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనున్నారు. దీంతో రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కోసం తిప్పలు కూడా తప్పనున్నాయి. ఇక సాగు విషయానికి వస్తే ఖర్చు కూడా తక్కువగా ఉంటుందని, నామమాత్రపు ఎరువులు వాడితే సరిపోతుందని అధికారులు చెబుతున్నారు.

# సరూర్‌నగర్‌లో మరో భర్త హంతకురాలు

## ప్రయుడితో కలసి భర్తను లేపేసిన భార్య

**హైదరాబద్,ఆగస్ట్29నీలగిరి వార్త ప్రతినిధి**

ఈ మధ్యకాలంలో ప్రియుడితో కలిసి భర్తలను హతమారుస్తున్న భార్యల కేసుల సంఖ్య పెరుగుతోంది. తాజాగా అలాంటి ఘటన మరోటి చోటుచేసుకుంది. కొందరు పెళ్లికి ముందు ప్రేమ వ్యవహారం కారణంగా భర్తలను హత్య చేస్తుంటే.. మరికొందరు పెళ్లి తర్వాత వివాహేత సంబంధం పెట్టుకొని భర్తలను కడతేరుస్తున్నారు. తాజాగా నగరంలోని సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇలాంటి దారుణమే చోటు- చేసుకుంది. కోదండరామ్‌నగర్‌లో ప్రియుడు హరీశ్‌తో కలిసి భార్య.. భర్తను చంపేసింది.

నాగర్‌కర్నూల్‌కు చెందిన శేఖర్, చిట్టిలకు 16 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. బతుకుదెరువు కోసం వీరిద్దరు హైదరాబాద్.. సరూర్‌నగర్‌కు వలస వచ్చి జీవిస్తున్నారు. శేఖర్ ప్రైవేటు- డ్రైవర్ కాగా.. చిట్టి ఇళ్లలో పని చేసేది. తాజాగా భర్త శేఖర్ వివాహేతర సంబంధం గురించి చిట్టిని నిలదీయడంతో అతన్ని హత్య చేయాలని కుట్ర పన్నింది. అర్ధరాత్రి ప్రియుడు హరీశ్‌ని ఇంటికి పిలిపించి నిద్రలో ఉన్న భర్తను హత్య చేసింది. ఆ తర్వాత 100కు ఫోన్ చేసి నిద్రలోనే భర్త చనిపోయాడని భార్య చెప్పింది. అయితే పోలీసులకు భార్యపై అనుమానం రావడంతో తమదైన శైలిలో ప్రశ్నించారు. దీంతో విచారణలో భార్య చిట్టి నేరం అంగీకరించింది. దీంతో ఆమెను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న చిట్టి ప్రియుడు హరీశ్ గురించి పోలీసులు గాలిస్తున్నారు.

## ఐబ్రం శేఖర్‌కు ఎయిర్‌పోర్ట్‌లో ఉత్సాహభరిత స్వాగతం, పంగ శ్రీహరి శుభాకాంక్షలు

**నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 29**



బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన ఐబ్రం శేఖర్‌కు హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో పంగ శ్రీహరి ఆధ్వర్యంలో ఘన స్వాగతం లభించింది. తెలంగాణ బిడ్డగా, బహుజన ఉద్యమంలో రథసారథిగా పేరొందిన శేఖర్ నాయకత్వం పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకువస్తుందని పంగ శ్రీహరి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఐబ్రం శేఖర్ నాయకత్వంలో తెలంగాణ రాజకీయాల్లో సామాజిక న్యాయం, బహుజన సాధికారత కోసం విప్లవాత్మక మార్పులు సాధ్యమని శ్రీహరి విశ్వాసం వ్యక్తం చేశారు. "జై భీమ్" నినాదంతో, బహుజన సమాజం ఆకాంక్షలను నెరవేర్చే దిశగా శేఖర్ నడిపించే కొత్త అధ్యాయం తెలంగాణలో సామాజిక ఉద్యమాన్ని బలోపేతం చేస్తుందని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్ట్‌లో బీఎస్పీ కార్యకర్తలు, సమర్థకులు భారీ సంఖ్యలో హాజరై, ఐబ్రం శేఖర్‌కు ఉత్సాహభరిత స్వాగతం పలికారు. పుష్పగుండ్లు, శాలువాలతో నూతన అధ్యక్షుడిని సత్కరించిన కార్యకర్తలు, పార్టీ లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లేందుకు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం బహుజన సమాజంలో కొత్త జోష్‌ను నింపడమే కాక, రాష్ట్రంలో బీఎస్పీ బలోపేతానికి బీజం వేసిందని నాయకులు అభిప్రాయపడ్డారు.

# సీసీ నిర్వాకం వివోఏకు శాపం?

**తన తప్పు లేదంటున్న వివోఏ???**

**అయినా పట్టించుకోని అధికారులు????**

**అధికారులకు నివేదిస్తున్న స్పందించడం లేదంటున్న వివోఏ!!!**

**న్యాయం జరగకుంటే ఆత్మహత్య శరణ్యం అంటున్న వివోఏ?**

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

వెలుగు శాఖ నుండి మహిళా సంఘానికి మంజూరైన రుణాన్ని డ్రా చేసి తీసుకున్న సిసి వల్ల తనకు ఇబ్బందులు నెలకొంటున్నాయని వివోఏ గాలి దేముడు ఆవేదన వ్యక్తపరిచారు. వివో ఏ గాలి దేముడు లిఖితపూర్వకంగా విలేకరులకు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కోనాం క్లస్టర్ గుడివాడ వి ఓ లో (వివో ఏ) గా పని చేస్తన్నప్పుడు వాకపల్లి గ్రామం శంకులమ్మ ఎస్ హెచ్ జి కి స్త్రీనిధి రుణము 2,90000/- రూపాయిలు పెట్టడం జరిగిందని, రుణము పెట్టిన తరువాత సీసీ హనుమంతు వివో ఏ గా పని చేస్తున్న తనకు ఫోన్ చేసి శంకులమ్మ ఎస్ ఎచ్ జి (గ్రూపు) అమౌంట్ వెనక్కి కట్టేయాలని తనతో చెప్పాడని, ఎందుకు సార్ అని నేను అడిగితే అ గ్రూపు అమౌంట్ సీదరీ అప్పల కొండమ్మ! అల్లుడు మొత్తం అమౌంట్ వాడుకుంటాడు కాబట్టి అమౌంట్ వెనక్కి కట్టేయ్యాలని, కావున గ్రూపు అమౌంటు విత్ డ్రా చేసి తీసుకొని రా అని సిసి హనుమంత తనతో చెప్పాడన్నారు. తనపై అధికారి తనకు చెప్పిన మాట వినక తప్పదని అతను చెప్పినట్లే నగదు విత్ డ్రా చేసి కోనాం రిజర్వాయర్ దగ్గర అమౌంట్ 2,90000/- సీసీ కి అందజేయడం జరిగిందని తెలిపారు. అధికారికి నగదు ఇచ్చేటప్పుడు ఎటువంటి ఆధారాలు లేకుండా చేసి తప్పించుకుంటు తిరుగు తున్నారన్నారు. అధికారికి డబ్బులు ఇచ్చేటప్పుడు రసీదు ఇమ్మని ఎలా అడగ గలను ఆ అవకాశం తీసుకొని తను నగదు తీసుకున్నారని వివోఏ తెలిపారు. ఆ నగదు రుణంలో జమ చేయకుండా స్వార్థానికి వాడుకోవడంతో ఆ నగదు నేను డ్రా చేయడంతో నేనే వాడుకున్నట్లు అభియోగాలు మోపుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. అప్పటి ఏపిఎం అప్పలనాయుడు గ్రామంలో సమావేశం పెట్టి బలవంతపు సంతకాలు తీసుకుని తాను నిధులు వాడుకున్నట్లు ఆరోపిస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ విషయంపై ఏజీఎం కు ఫిర్యాదు చేశాను కానీ ఎటువంటి విచారణ చేయలేదని తెలిపారు. అయితే కార్యాలయం నుండి తనకు రెండు లక్షల 90 వేలు కట్టాల్సిందిగా ఒత్తిడి తీసుకురావడంతో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశానని, కార్యాలయం నుండి ఒత్తిడి పెరగడంతో పోలీసులకు సైతం ఫిర్యాదు చేశానన్నారు. వారి ఒత్తిడి భరించలేక అప్పుచేసి మరి 50 వేలు చెల్లించానని, అదే కాకుండా తాను విధులు నిర్వహిస్తున్న సమయంలో వేతనానికి సంబంధించి 2019 నుండి 2020 వరకు ఏడాది పాటు నెలకు 8000 చొప్పున జీతం డబ్బులు మంజూరు కాగా వివో ఏ అకౌంట్ లో జమ చేశారని ఆ ఏడాది వేతనం 96000 ఆ నగదు ఏ అకౌంట్లో జమ చేశారు ఆ విషయం తెలపడం లేదని ఆయన అన్నారు. అదే కాకుండా 2019లో హార్టికల్చర్ జీడీ మొక్కలు కు సంభాదించిన 43 మంది రైతులు కు జియో టాకింగ్ చేశానని ఒక సంవత్సరానికి సంబంధించి ఇన్ సెంటివ్ 30,000 వచ్చిందని అ అమౌంట్ తనకు ఇవ్వలేదని, 30,000 రూపాయలు గుడివాడ వివోఅకౌంట్ లో పడిందని మరి ఆ నగదు తనకు ఇవ్వకపోగా ఎక్కడ జమ చేశారో కూడా తెలియడం లేదన్నారు. వెలుగు సిబ్బంది తనకు ఇబ్బందులు పెడుతున్నారని జీడి మొక్కల పెంపకం ద్వారా వచ్చిన నగదు, తన వేతనం మొత్తం 1,26,000 తనకు అందలేదని ఆ నగదు ఎక్కడ జమ చేశారో కూడా తెలియడం లేదన్నారు. ఇదే కాకుండా తాను కట్టిన 50,000 మొత్తం కలిపితే తాను కార్యాలయానికి 1,76,000 కట్టినట్లు కనిపిస్తుందన్నారు. అయితే సీసీ కి తాను నగదు చెల్లించానని చెబుతున్న నెత్తి నోరు కొట్టుకుంటున్న సదరు సీసీని రప్పించకుండా తనపై ఆ సంఘ సభ్యులచే దండా యాత్ర చేయించి ఇంటిపై ఒత్తిడి తీసుకురావడమే కాకుండా, మండలంలో



విధులు నిర్వహిస్తున్న వివో లను తీసుకువచ్చి తనను తన కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తపరిచారు. వివో ఏను సీసీను ఒకచోటకు చేర్చి మాట్లాడమని చెబుతున్న వినడం లేదని తాను గిరిజనుడిని అని భావించి తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇటీవల మండలంలోని వెలుగు వివోఎలు అధికారులు తనమా గ్రామానికి వచ్చి తనకు నాన్న ఇబ్బందులు చేశారని దీంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాను అన్నారు. అధికారులు ఎప్పటికైనా స్పందించి తనకు న్యాయం చేయకుంటే తన కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకోక తప్పదని ఆయన ఉద్వేగ భరితంగా తెలిపారు.

## తాండూరు హిందూ ఉత్సవ సమితికి రూ. 3లక్షల 1,116 విరాళం

**- అందజేసిన మహేందర్ రెడ్డి తనయుడు పట్నం రినీష్ రెడ్డి**

**తాండూరు, ఆగస్టు 29 :**



తాండూరు హిందూ ఉత్సవ కేంద్ర సమితికి ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తనయుడు పట్నం రినీష్ రెడ్డి రూ. 3లక్షల 1,116 విరాళం అందజేశారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా తాండూర్ పట్టణం లోని వారి నివాసంలో హిందూ ఉత్సవ కేంద్ర సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ నర్సిములు ,కమిటీ సభ్యులకు విరాళంగా రూ. 3లక్షల 1 116 రూపాయలను యువ నాయకుడు రినీష్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమం లో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గడ్డలి పరిమళ రవీందర్, యువ నాయకులు బిర్కెట్ రఘు,పునీత్ కుమార్, సంకేత్ కమిటీ సభ్యులు పర్యాద రామకృష్ణ,పరమటి వెంకట్,అశోక్,దేవగారి రమేష్,రజక నర్సింహా,వద్దే పరమేష్,దివిటి ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## పూజ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

**నీలగిరి వార్త నారాయణఖేడ్ ఆగస్టు 29,**



నాగలిగిద్ద మండలంలో ని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఈరోజు వినాయకుని నిమజ్జనం కోసం ఏర్పాటుచేసిన పూజలో భాగంగా అదే గ్రామానికి చెందిన అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మరియు మాజీ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్ శంకర్ గారు ఇట్టి కార్యక్రమంలో పాల్గొని పాఠశాల బృందంతో పాటు పిల్లలతో కలిసిమెలిసి ఆనందంగా ఇట్టి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడం జరిగింది అందులో భాగంగా మన శంకరన్న గారు మాట్లాడుతూ మేము పాఠశాలల్లో చదువుకునే ముందు మాకు ఇలాంటివి గుర్తు లేవని గ్రామంలో ఒకటే విగ్రహం ఉండే ది అలాంటిది ఈరోజు గల్లికొకటి ప్రతి పాఠశాలలో ఒకటి ఇలా గణపతిని ఏర్పాటు చేస్తుంటే మాకు పాత రోజులు చాలా జ్ఞాపకం వస్తున్నాయని అన్నగారు చాలా తన చిన్నతనాన్ని గుర్తు చేసుకోవడం జరిగింది. అలాంటిది ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొని మంచి ప్రతి పిల్లలు భక్తితో కానీ క్రీడల్లో కానీ చదువులో కానీ ఎప్పుడైనా ముందుండాలని చాలా గర్వంగా చెప్పడం జరిగింది

## ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ మండల నాయకులు

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ తండ్రి పోన్నం సత్తయ్య గౌడ్ 15వ వర్ధంతి సందర్భంగా ఎల్కతుర్తి మండలం నుండి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కరీంనగర్ లోనీ వారి తోటలోని పొన్నం సత్తయ్యగారి ఘాట్ వద్దకు చేరుకొని ఘన నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిగెటి ఇంద్రసేనారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు సుకినే సంతాజీ జిల్లా నాయకులు బొల్లె పోగు రమేష్ బాబు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వీరమళ్ళ రంజిత్ రెడ్డి యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండ సుమన్ గౌడ్ కారట్లపల్లి రమేష్ యూత్ కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు



## గణేష్ నిమజ్జనానికి డిజే లకు అనుమతి లేదు

**- ఎల్బీనగర్ డీసిపి సిహెచ్ ప్రవీణ్ కుమార్**

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (అగస్టు 29):**

వినాయక నిమజ్జనాలను ప్రశాంత వాతావరణంలో ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా జరుపుకోవాలని ఎల్బీనగర్ డిసిపి సిహెచ్ ప్రవీణ్ కుమార్ అన్నారు. శుక్రవారం ఎల్బీనగర్ డిసిపి కార్యాలయంలో ఎల్బీనగర్ జోన్ పరిధిలో ని డిజే నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ గణేష్ నిమజ్జనం సందర్భంగా డిజె లు నిర్వహించడానికి ఎలాంటి అనుమతులు లేవని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా డిజె లు నిర్వహించినచో కేసు నమోదు చేసి సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 50 మంది డిజే నిర్వాహకులు ఎల్బీనగర్ జోన్ పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## చీడికాడలో తెలుగు భాషా దినోత్సవం

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి మండల విద్యాశాఖ అధికారి బొంజు బాబు, ఉపాధ్యా యులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలుగు భాష ఉన్నతికి కృషి చేయడంతో పాటు తెలుగు జాతి గొప్పతనాన్ని చాటి చెప్పిన వ్యక్తి గిడుగు రామ్మూర్తి అని కొనియాడారు. తెలుగు భాష అమ్మవంటిదని, అలాంటి భాషను మరవకూడదన్నారు.



## భక్తి శ్రద్ధలతో శ్రీ లక్ష్మి గణపతి నవరాత్రి ఉత్సవాలు

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**



రాష్ట్రంలోని విఘ్నేశ్వరుని దేవాలయాలు అన్నింటిలో అత్యంత మహిమాన్వితమైన, చరిత్ర ప్రసిద్ధి చెందిన అనకాపల్లి జిల్లా చోడవరం పిఎస్ పేట బ్రాహ్మణ వీధి లో 134 ఏళ్లకు పైగా కొలువుతీరిన శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానంలో అత్యంత భక్తిశ్రద్ధలతో గణపతి నవరాత్రులను నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పుట్రేవు శ్యాం ప్రసాద్ తెలియజేశారు. నవరాత్రి ఉత్సవాల్లో మూడవ రోజైన శుక్రవారం ముత్తయిదువులచే శ్రీ లక్ష్మీ అమ్మవారికి శ్రీ సూక్త విధానంలో సహస్రనామ పూర్వక ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించినట్లు ఆలయ అర్చకులు ఆరవెల్లి శేష సూర్య గోపాలచార్యులు, గోవిందా చార్యులు, నరసింహాచార్యులు తెలియజేశారు. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నియమిత భక్తులతో సామూహిక శ్రీ లక్ష్మి గణపతి హెూమం నిర్వహించారు. సర్వ శ్రేయోభివృద్ధికి వేకువ జామునే భక్తులు, గణేష్ దీక్షాపరులుచే శ్రీ లక్ష్మీ గణపతికి పురుష సూక్త విధానంలో పంచామృత అభిషేకములు, గణపతి అధర్వణ శీర్షం తో ప్రత్యేక పూజలు, ఉపనిషత్తు పారాయణం నిర్వహిస్తున్నట్లు అర్చకులు, ఉత్సవ కమిటీ తెలియజేశారు. భక్తులు కోరిన కోర్కెలు తీర్చు స్వామిగా, కార్యసిద్ధి గణపతిగా చరిత్ర ప్రసిద్ధి చెంది, భక్త సులబుడగు శ్రీ లక్ష్మీ గణపతిని నవరాత్రి ఉత్సవాలు లో దర్శించుకోవడం ఓ విశేషం. చోడవరం చుట్టుపక్కల గ్రామాల నుండే కాక విశాఖపట్నం, హైదరాబాదు, బెంగుళూరు తదితర ప్రధాన నగరాల నుండి కూడా భక్తులు పీఎస్ పేట శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానానికి ఈ నవరాత్రులలో తరలి వస్తూ,.... స్వామిని తప్పనిసరిగా దర్శించుకోవడం, ఆలయంలో జరిగే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొనడం వారి నమ్మకం, ఓ విశేషం. గణపతి నవరాత్రులలో ప్రతిరోజు దీక్షాపరులైన భక్తులకు నిత్య అన్నదానం నిర్వహిస్తూ ఉండడం ఇక్కడ మరో ప్రధాన విశేషం. ఈ కార్యక్రమంలో భారీగా మహిళలు, ముత్తయిదువులు, భక్తులు పాల్గొన్నారు.





## వినాయకుడు కళ్ళు తెరుస్తూ మూస్తూ భక్తులను ఆశీర్వదిస్తూ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణం అక్కడ వినాయకుడు కళ్ళు తెరుస్తూ కళ్ళు మూస్తూ భక్తులను ఆశీర్వదిస్తాడు ప్రతి ఏడాది వినాయక విగ్రహాలు పెట్టడంలో కొవ్వూరు రౌండ్ రామాలయం యూత్ కొత్తదనం కనబడుతూన్ ఉంటారు. వీరు అందరికంటే ప్రత్యేకంగా వినాయక విగ్రహం ఉండాలని చూస్తారు. కొవ్వూరు మెరక వీధి రౌండ్ రామాలయం వద్ద రౌండ్ రామాలయం యూత్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహం అందరిని ఆకట్టుకుంటుంది కళ్ళు తెరుస్తూ మూసుకుంటూ వినాయకుడు భక్తులను ఆశీర్వదిస్తూ భక్తులను అలరిస్తున్న వినాయకుడు రౌండ్ రామాలయం యూత్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినూత రీతిలో వినాయక విగ్రహం ఏర్పాటు చేస్తూ ఉంటామని ఈ విగ్రహాన్ని ప్రత్యేకంగా హైదరాబాదులో తయారుచేసి తీసుకొచ్చామని 23 అడుగుల విగ్రహం అని ఈ విగ్రహానికి ప్రత్యేకత ఉందని కనురెప్పలు మూస్తూ తెరుస్తూ ఉంటారని ఈ వినాయకుని చూసేందుకు కొవ్వూరు పట్టణ చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు వచ్చి దర్శించుకుంటున్నారని తెలిపారు.

# వ్యవసాయ ప్రణాళిక లేకనే యూరియా కొరత

## రైతుల ఇబ్బందులను తొలగించాలి
## ప్రబలే విషజ్వరాలను అరికట్టాలి
## బత్తాయి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి
## విలేకర్ల సమావేశంలో జూలకంటి

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ ఆగస్టు 29**

కేంద్ర ప్రభుత్వం వివక్ష వైఖరి చూపడం, రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు వ్యవసాయ ప్రణాళిక లేకపోవడం వలన రాష్ట్రంలో యూరియా కొరత ఏర్పడిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 15 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉండగా కేంద్ర ప్రభుత్వం కేవలం 9.8 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని ఇందులో ఇప్పటి వరకు కేవలం 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందించారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి రాజకీయ ప్రయోజనాలు తప్ప దేశ ప్రజల అభివృద్ధి లేదని విమర్శించారు. బిజెపి ప్రభుత్వాలు లేని రాష్ట్రాలలో రాజకీయ కక్షతో పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ముందుగానే బఫర్ స్టాక్ నిలువ చేసుకోవాల్సినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అలా చేసుకోకపోవడం వల్ల ఇప్పుడు యూరియా కొరత ఏర్పడిందని, దీనివలన రైతులు క్యూ లైన్ లో రోజుల తరబడి నిలబడి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు అవసరమైన యూరియా తెప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వరదల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అనేక ఇండ్లు కోల్పోయి నిరాశరాయులైయారన్నారు. విష జ్వరాలు, డెంగు, మలేరియా, టైఫాయిడ్ వంటి జ్వరాలు సోకి పేద, మధ్య తరగతి ప్రజలు అనారోగ్య పాలవుతున్నారని



అవేదన వ్యక్తం చేశారు. వైద్య సేవలు సరిగా లేక చనిపోతున్నారని చెప్పారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో వైద్య బృందాలను పంపించి వైద్య సేవలు అందించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు. జర పీడితులతో ప్రభుత్వ ఆస్పత్రులు కిక్కిరిసి పోతున్నాయని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్యం అందించే విధంగా మొబైల్ టీం నుండి ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని కోరారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో స్థానిక సంస్థలు లేకపోవడం కారణంగా పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉందని దానిని మెరుగు పర్చాలన్నారు. నల్గొండ జిల్లాలో బత్తాయి రైతుల పరిస్థితి ఆగమ్యా గోచరంగా మారిందని రోజురోజుకు బత్తాయి పంట సాగు తగ్గిపోతుందని చెప్పారు. ముఖ్యంగా ప్రభుత్వం బత్తాయి పంటకు ధర కల్పించకపోవడం, రాయితీలు ప్రోత్సాహకలు ఇవ్వకపోవడంతో బత్తాయి రైతులు నష్ట పోతున్నారని చెప్పారు. బత్తాయి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డా. మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు జిల్లా కమిటీ సభ్యులు రేమిడాల పరుశురాములు, నాయకులు అప్పారావు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనాలను శాంతియుతంగా ప్రజలకు అసౌకర్యం లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలి

**- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి**

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ ఆగస్టు 29**

మిర్యాలగూడ సబ్-కలెక్టర్, నారాయణ అమిత్ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు లు మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని గల 1)దామరచర్ల మండలం వాడపల్లి, 2) వేములపల్లి మండలం వేములపల్లి గ్రామం, 3) అనుముల మండలం 14 మైల్ గ్రామం మరియు 4) పెద్దవూర మండలం దయ్యల గండి (నాగార్జునసాగర్) నందు ఏర్పాటు చేసిన అన్ని గణేష్ నిమజ్జన కేంద్రాలను సందర్శించి నిమజ్జన కార్యక్రమం సజావుగా సాగేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు.

ఇందులో భాగంగా పారిశుధ్యం, తాగునీరు, లైటింగ్, బారికేడింగ్, ట్రాఫిక్ నియంత్రణ మరియు భద్రతా ఏర్పాట్లను సబ్-కలెక్టర్ సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా, జనసమూహ నిర్వహణ కోసం పోలీసు సిబ్బందిని, అత్యవసర అవసరాల కోసం వైద్య బృందాలను, నిరంతర విద్యుత్ సరఫరాను, తగినంత పారిశుద్ధ్య చర్యలను సక్రమంగా అమలు చేయాలని సబ్-కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగింది. గణేష్ నిమజ్జనాలను శాంతియుతంగా, ప్రజలకు అసౌకర్యం లేకుండా జరిగేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అధికారులకు తెలియజేయడం జరిగింది.సంబంధిత మండలాల తహసీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ సిబ్బంది మరియు వైద్య, విద్యుత్, %=ఒదీ%శాఖ సిబ్బంది హాజరు కావడం జరిగింది.



## జిప్సీ అనాధఆశ్రమం లో బెడ్ షీట్స్ పంపిణి

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్ ..**

గరిడేపల్లి మండలం పొనుగోడు వాస్తవ్యులు ఏడిపాల కనకా రెడ్డి శ్రీదేవి దంపతుల కుమారుడు శివా రెడ్డి పుట్టినరోజు సందర్భంగా హుజూర్నగర్ జిప్సీ అనాధాశ్రమంలో 22మంది పిల్లలకు12.000-రూపాయల విలువ చేసే బెడ్ షీట్స్ మిఠాయిలు పండ్లు పంపిణీ చేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సామాజిక కార్యకర్త ఆకుల రాము హాజరై మాట్లాడుతూ పిల్లల పుట్టిన రోజులకు తల్లిదండ్రులు ఆడంబరాల కోసం ఖర్చు చేయకుండా ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో భూపతి రెడ్డి వెంకట్రావమ్మ శ్రీవాణి ఆశ్రమ నిర్వాహకులు చిన్ని పిల్లలు తదితరులు పాల్గొన్నారు



## వైకుంఠ రథం బహుకరణ

**గట్టుపల్ ,నీలగిరి వార్త ప్రతినిధి, ఆగస్టు 29:**

నల్గొండ జిల్లా గట్టుప్పల మండలం తెరట్‌పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తాజా మాజీ సర్పంచ్ వీరమల్ల శ్రీశైలం గౌడ్, తన తాత వీరమల్ల దేగయ్య, నాయనమ్మలు పాపమ్మ, సత్తమ్మల జ్ఞాపకార్థం శుక్రవారం గ్రామానికి వైకుంఠ రథాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సర్పంచ్‌పై కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వీరమల్ల యాదయ్య, యాదమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు చనమల్ల వెంకటరమణారెడ్డి, వీరమల్ల మల్లేశం, బండ ఆంజనేయులు, బండారి తేజ, భీమ గాని రవి తదితరులు ఉన్నారు



## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వం

**సూర్యాపేట లో పేదలకు మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి**
**ఆరువేల ఇళ్లను కట్టించారు**
**రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక పధకాలు అమలు చేస్తుంది**
**వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

కాంగ్రెస్ పార్టీ హయాంలో పేదలకు సూర్యాపేట పట్టణంలో 2004 నుంచి 2014 వరకు మాజి మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి నాయకత్వంలో ఆరు వేల ఇళ్లను కట్టించి ఇవ్వడం జరిగిందని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తో కలిసి ఆయన 318 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ పాలనలో సూర్యాపేటలో కేవలం 192 ఇల్లు మాత్రమే ఇచ్చారని , మరికొన్ని ఇళ్లు కట్టినప్పటికి పంపిణి చేయకపోవడం వలన శిధిలావస్తకు చేరుకున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే పేదలకు న్యాయం చేస్తుందని ఆయన అన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి మంత్రిగా పనిచేసినప్పుడు వేదాసు వెంకయ్య ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో, స్వర్గీయ మీలా సత్యనారాయణ మున్సిపల్ చైర్మన్ గా వున్నప్పుడు సూర్యాపేటలో ఇందిరమ్మ కాలనీ ఒకటి రెండు మూడు దశలలో ఆరువేళ ఇళ్ల నిర్మాణం చేసింది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఆయన చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు రాని వాళ్లు నిరాశ చెందవద్దని, తిరిగి దరఖాస్తు చేసుకోవాలని, పేదలకు అందరికి ఇళ్లు కట్టించి ఇస్తామని అన్నారు. గత పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎవరికి రేషన్ కార్డులు ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. సూర్యాపేట జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి హుజూర్ నగర్ లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారని, తిరుమలగిరిలో ముఖ్యమంత్రి పాల్గొని రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ఉచిత బస్సు సౌకర్యం ఉచిత విద్యుత్, రైతు భరోసా, రైతులకు రుణమాఫీ వంటి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ విజయవంతంగా అమలు చేసిందని ఆయన చెప్పారు. పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్న సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, నియోజకవర్గం ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి లను ప్రజలు ఆశీర్వదించాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ హన్మమంతరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు అంజద్ ఆలి , మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



## మేజర్ ధ్యాన్ చంద్ 120వ జయంతి వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం సంయుక్తంగా మేజర్ ధ్యాన్ చందు వేడుకలను నిర్వహించారు . అనంతరం దేవరకొండ జడ్పీ హైస్కూల్ నుండి ర్యాలీ నిర్వహించి క్రీడాజ్యోతిని వెలిగించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ ఎస్ పి మౌనిక మేడం అధ్యక్షుడు ఎన్వీటి ,సీఐ వెంకట్ రెడ్డి, ముత్యాల సర్వయ్య, శ్రీశైలం యాదవ్ సభ్యులతో కలిసి క్రీడాజ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించారు. మాట్లాడుతూ జాతీయ క్రీడా దినోత్సవ ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు విద్యార్థులు యువకులు, స్వచ్ఛంద సంస్థ లు తదితరులు పాల్గొన్నారు.



## నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీం దరఖాస్తు చేసుకోవాలి

**- దేవరకొండ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి**

**దేవరకొండ నీలగిరి వార్త**



జాతీయ కుటుంబ ప్రయోజన పథకం యందు ఇంటి యజమాని జీవనో పాధిదారుడు మరణించినప్పుడు, దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న కుటుంబాలకు ఒకేసారి నగదు సహాయం అందించబడుతుంది. దేవరకొండ తాసిల్దార్ మధుసూదన్ రెడ్డి తెలిపారు.తేది 01.04.2017 తరువాత 18 సంవత్సరముల వయస్సు నుండి 60 సంవత్సరంల లోపు మరణించిన వారి భార్య, మైనర్ పిల్లలు, అనాధలు, వికలాంగులు, ఒక్కరే కూతురు ఉన్నట్లయితే ఈ పథకమునకు అర్హులు. దరఖాస్తు ఫారంకు జత చేయవలసిన సర్టిఫికెట్లు:- డెత్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్, బ్యాంకు ఎకౌంటు పాసు పుస్తకము మొదటి పేజీ, మొబైల్ నంబరు, పాస్పోర్టు సైజు ఫోటో. ఆమ్ ఆద్మీ బీమా యోజన పథకం యందు, జన శ్రీ బీమా యోజన పథకం యందు లబ్ది పొందిన వారు ఈ పథకమునకు అనర్హులు. ఈ పథకమునకు అర్హత కలిగిన వారు పైన తెలిపిన సర్టిఫికెట్లు జతపరిచి తహసిల్దారు కార్యాలయంలో సమర్పించవలెను.

## దేవరకొండ గాంధీనగర్ వినాయక మండపం వద్ద గోపూజ

**దేవరకొండ నీలగిరి వార్త**

ముక్కోటి దేవతలకు నిలయమైన గోవును పూజించి మోక్ష ప్రాప్తి పొందవచ్చని గాంధీనగర్ వినాయక మండపనిర్వాహకులు అన్నారు వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని గాంధీ నగర్ లో ప్రతిష్టించినటువంటి 24 అడుగుల విఘ్నేశ్వరుని వద్ద శుక్రవారం మహిళలచే కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతరం గోమాతకు అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున హాజరై మంగళహారతులతో గోమాతను ఆరాధిస్తూ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట డిప్యూటీ పోస్ట్ మాస్టర్ సునీల్ కుమార్ కు అరుదైన గౌరవం

**తపాల భీమా లో రాష్టం లో మొదటి స్థానం సాధించిన సునీల్ కుమార్**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట డిప్యూటీ పోస్ట్ మాస్టర్ బొజ్జ సునీల్ కు అరుదైన గౌరవం దక్కింది. తెలంగాణ సర్కిల్ విభాగంలో పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, గ్రామీణ రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల విభాగంలో అత్యధికంగా సూర్యాపేట జిల్లా నుంచి సేకరించి రాష్ట్రంలోనే మొదటి స్థానం సంపాదించారు. ఈ సందర్భంగా గురువారం హైదరాబాదు డాక్ భవన్ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవం లో తెలంగాణ రాష్ట్ర చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ పీవీఎస్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రంతో పాటు షీల్డ్ బహుమానం అందుకున్నారు. అనంతరం రాష్ట్రంలో మొదటి స్థానం సాధించినందుకు సునీల్ కుమార్ ను అభినందించారు. రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సంపాదించి అవార్డు పొందడం పట్ల జిల్లా సూపరెండెంట్ వడ్లమూడి వెంకటేశ్వర్ తో పాటు ఈస్ట్, వెస్ట్ ఇన్స్పెక్టర్ లు , పోస్ట్ మాస్టర్ ఇతర పోస్టల్ సిబ్బంది సునీల్ కుమార్ ను అభినందించారు.



## పేద వారి కల నెరవేరుతున్న వేళ సంతోషంగా వుంది

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

పేదవారి సొంత ఇంటి కల నెరవేరుతున్న వేళ తనకు ఎంతో సంతోషంగా ఉందని సూర్యాపేట జిల్లా కేంద్రంలో 36వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఫరూక్ అన్నారు. శుక్రవారం నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో వార్డుకు చెందిన పదిమంది మహిళలకు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మరియు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇంటి పత్రాలు అందజేసిన సందర్భంగా ఆయన హర్షం వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడు కూడా తనకు సొంత ఇల్లు ఉండాలని ఎంతో కలలుగంటారని తన వార్డులో పదిమందికి ఇందిరమ్మ ఇళ్లు రావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ని నమ్ముకున్న వారికి న్యాయం జరుగుతుందని తెలిపారు. ఎల్లవేళలా కూడా వార్డు ప్రజలకు తాను అందుబాటులో ఉంటానని ప్రభుత్వ పథకాలు వార్డు ప్రజలకు రావడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. లబ్ధిదారులకు ఇంటి నిర్మాణంలో కూడా తన వంతు సహాయం అందజేస్తానని ఆయన అన్నారు. ఈ సందర్భంగా వార్డుకు చెందిన లబ్ధిదారులు తమకు ఎల్లవేళల అండగా నిలుస్తున్న ఫారుక్ కు ధన్యవాదాలు తెలియజేశారు.




# హుజూర్ నగర్ 10వ,వార్డులో మహా అన్నదాన కార్యక్రమం

## అన్నదాత టి టి డి ధర్మకర్తల మండలి సభ్యులు,హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి.

**నీలగిరి వార్త హుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని పదవ వార్డు నందు నిర్వహిస్తున్న సిద్ధి,బుద్ధి సమేత వరసిద్ధి గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా శుక్రవారం వరసిద్ధి గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 'ఆదౌ పూజ్యో గణాధిప'సకల విఘ్నాలను తొలగించే ప్రమద గణాల అధిపతి శ్రీ గణపతి.వివాహ సమయంలో, విద్యా ప్రారంభ సమయంలో,తుదకు గణపతి తల్లిదండ్రులైన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణానికి కూడా విఘ్నాలు కలగకుండా ఉండటం కోసం ముందుగా గణపతిని పూజించటం జరుగుతుంది.అందరికీ ఆరాధ్యుడు, విఘ్నాలు తొలగించి సకల శుభాలు కలిగించే గణపతి భాద్రపద శుద్ధ చతుర్థి నాడు ప్రమాద గణాధిపతి అయిన గణపతి పూజను నిర్వహించుకోవటం మన తెలుగువారి సంస్కృతి సంప్రదాయం. ఈ సంస్కృతీ సంప్రదాయాలలో భాగంగా భక్తి ప్రపత్తులతో గణపతి నవరాత్రులు నిర్వహించుకోవడం,శక్తి కొలది పూజలు చేయటం మన విధి.ఇందులో భాగంగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని 10వ,వార్డులో రెడ్డి యూత్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా వీనుల విందుగా,శాస్త్రోక్త ప్రకారంగా సిద్ధి,బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి పూజల అందుకుంటున్నాడు.భక్తిశ్రద్ధలతో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని పూజిస్తూ తరిస్తున్నారు.శుక్రవారం గణపతి నవరాత్రుల పందిరిలో మహిళలు కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.అర్చకులు నరగిరినాధుని నరసింహ చార్యులు ఆధ్వర్యంలో లలితా సహస్రనామ స్తోత్ర పారాయణంతో,లక్ష్మీ అష్టోత్తర శతనామావళితో కుంకుమ పూజ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. టి టి డి ధర్మకర్తల మండలి మాజీ సభ్యుడు,సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రామిరెడ్డి ఆర్థిక సహాయంతో షడ్రసోపేత "మహా అన్నదాన' కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు.గణపతి ప్రసాదాలను ప్రముఖ న్యాయవాది,మాజీ ఏజీపి నారపరాజు శ్రీనివాసరావు ఆర్థిక సహాయాన్ని అందించారు.ముందుగా రెడ్డి యూత్,గణపతి నవరాత్రుల ఉత్సవ కమిటీ సభ్యులు సాముల రామిరెడ్డి, నారపరాజు శ్రీనివాసరావు,ప్రముఖ న్యాయవాదులను పూర్ణకుంభ స్వాగతంతో ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం కమిటీ సభ్యులు దాతలను ఘనంగా సన్మానించారు.వేదమూర్తులైన బ్రాహ్మణోత్తములు వేద ఆశీర్వచనం పలికారు.అనంతరం మహా అన్నదాత సాముల రామిరెడ్డి,నారపరాజు శ్రీనివాసరావు మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 10వ,వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బాచిమంచి చంద్రశేఖర్,కుక్కడపు బాలకృష్ణ,అంబటి శ్రీనివాసరెడ్డి,చల్లా కృష్ణయ్య,గణపతి విగ్రహ దాత పశ్యా చంద్రారెడ్డి,పులిచింతల సత్యనారాయణ రెడ్డి,దేవరం శ్రీకాంత్ రెడ్డి,తాటి శేఖర్ రెడ్డి,దేవరం శ్రీకాంత్ రెడ్డి, మునావర్ రాజా,అన్నపురెడ్డి రాజశేఖర్ రెడ్డి,దేవరం సురేష్ రెడ్డి,తాటి నరేందర్ రెడ్డి,కంచర్ల అరవింద్ రెడ్డి,పులిచింతల లక్ష్మీనరసింహా రెడ్డి,వెంకటరెడ్డి,బోనాల నర్సిరెడ్డి,తాటి నర్సిరెడ్డి,కంచర్ల నర్సిరెడ్డి,పశ్యా వెంకట్ రెడ్డి,కంచర్ల బాబుల్ రెడ్డి,కొప్పుల సుధీర్ రెడ్డి, పులిచింతల రాములమ్మ,తాటి రాధిక, దేవర తేజా రెడ్డి,తాటి ప్రమీల,పద్మ,రమణ, దేవరం భద్రమ్మ,పశ్యా లక్ష్మికాంతమ్మ,







కంచర్ల సరిత,దేవరం సుధ,కంచర్ల రమణ, పులిచింతల భద్రమ్మ పెద్ద సంఖ్యలో మహిళలు,భక్తులు పాల్గొని స్వామివారి అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి తరించారు.

# మానవత్వంతో ఉచితంగా ఆరుగురు వృద్ధులకు కంటి ఆపరేషన్లు

**దేవరకొండ నీలగిరి వార్త**

మానవత్వానికి మించిన సేవ మరొకటి లేదని మానవసేవే మాధవసేవ అని తలంచి పేద వృద్ధ మాతాలకు ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహించడం అభినందనీయమని లయన్స్ క్లబ్ పి ఎస్ టి లు పేర్కొన్నారు. లయన్ గడ్డం సదానందం కుమారుడు గడ్డం వెంకట్ తేజ జన్మదిన సందర్భంగా డాక్టర్ గడ్డం సదానందం తన ఆర్థిక సహాయంతో ఆరుగురు వృద్ధ మహిళలకు ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహించారు . ఈ సందర్భంగా దేవరకొండ లయన్స్ క్లబ్ పి ఎస్ టి లు మాట్లాడుతూ హైదరాబాద్కు వెళ్లి వైద్యం చేయించుకోలేని వృద్ధులకు ఉచితంగా దేవరకొండలో కంటి ఆపరేషన్లు చేయడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా వృద్ధ మాతలకు సహకరించిన డిసి లయన్ సంధ్యారెడ్డిని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ సెక్రటరీ లకుమారపు మల్లయ్య జెడ్ సి వనం శ్రీనివాసులు , డిసి గాజుల రాజేష్ ,ఫాస్ట్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ, పగిడిమర్రి శ్రీనివాసులు , శ్రీనివాసులు టీచర్ , లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ప్రెసిడెంట్ ఇడం రాములు ,సెక్రెటరీ మాకం చంద్రమౌళి ,డిసి లు చేపూరి భీష్మాచారి మాదిరెడ్డి సంధ్యారెడ్డి శ్రీరామోజు శ్రీనివాస చారి ఆప్తమాలిస్టు హరి తదితరులు పాల్గొన్నారు.



# డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేత

**నాంపల్లి నీలగిరి వార్త ఆగస్టు 29,**

మండలంలో రైతులకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉంచాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి నేతల్ల రాజు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి యూరియా కొరత పైన ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే మండలంలో సాగు చేస్తున్న సాగు విస్తీర్ణం అంచెనవేసి సకాలంలో రైతులకు యూరియా అందించడంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని విమర్శించారు. రైతులు ఎదుర్కొంటున్న యూరియా సమస్యను తక్షణమే పరిష్కరించాలని లేని పక్షంలో తీవ్రమైన ఉద్యమ కార్యాచరణ ఉంటుందని తెలియజేశారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సూదనబోయిన రమేష్ వ్యవసాయ మండల కార్యదర్శి నేరెళ్ల సైదయ్య, కానుగుల మహేష్, కోరె సత్తయ్య, కోరే అంజయ్య కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆర్కే సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ లో జాతీయ క్రీడా దినోత్సవం సందర్బంగా ఆర్కే సేవా ఫౌండేషన్ అధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మహనీయుడు మేజర్ ధ్యానచంద్ జయంతి పురస్కరించుకొని నివాళులు అర్పించి స్మరించడం జరిగింది. ఈ కార్యక్రమలో క్రీడాకారులు, విద్యార్థులు విద్యార్థినులు ఫౌండేషన్ వారు నిర్వహించిన టు కె రన్ లో పాల్గొని వివిధ విభాగాలాలో గెలుపొందారు. అనంతరం ఆర్కే సేవా ఫౌండేషన్ అధ్యక్షులు పున్న రామకృష్ణ మాట్లాడుతూ నిరంతర కృషి, పట్టుదల ఉంటేనే క్రీడాలలో రానించగలరని, క్రీడలు శారీరకంగా మానసికంగా ఎంతో ఉల్లాసంగా ఉండడానికి దోహదం చేస్తాయని తెలియజేస్తూ, ఈ కార్యక్రమంకు క్రీడాకారులను ప్రోత్సహించిన కరాటే మాస్టర్ శ్రీను,కబ్బడి కోచ్ చరణ్, పీఈటి ఉపాధ్యాయులు రాణి, వనిత, అజయ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అదితిగా సీనియర్ జర్నలిస్ట్ మునిని అంజన్ పాల్గొని టుకే రన్ జెండా ఊపి క్రీడాకారులకు ఉత్సాహ పరిచారు. గెలుపొందిన వారికీ ఫౌండేషన్ అధ్యక్షులు నగదు బహుమతి అందజేసిన అనంతరం పండ్లు మరియు వాటర్ పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా. కిరణ్ కుమార్, ఉప అధ్యక్షులు అన్వార్, ప్రధాన కార్యదర్శి పొట్ట విజయ్ కుమార్, మాకబుల్,కొండ ప్రేమ్ కుమార్, డాన్స్ మాస్టర్ జగన్, లక్ష్మణ్,శరత్, మల్లేష్,గుండాల వెంకట్, టీ ప్రతాప్ మరియు తదితరులు పాల్గొన్నారు.




# ఎం కె ఆర్ నగర్ వినాయకుని మండపం వద్ద కుంకుమ పూజ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని ఎంకేఆర్ కాలనీ లో ప్రతిష్టించినటువంటి విగ్నేశ్వరుని మండపం వద్ద మహిళలు శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశేషంగా హాజరైన మహిళా భక్తులతో అంగరంగ వైభవంగా వేద బ్రాహ్మణులచే మంత్రోచ్ఛరణతో కుంకుమ పూజను మహిళలు నిర్వహించగా కమిటీ సభ్యులు మహిళలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండప నిర్వహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే తరహాలో నవరాత్రులు పూజలు సంస్కృతి కార్యక్రమాలు భజనలు నిర్వహిస్తామని తెలిపారు. గణేష్ నవరాత్రులకు సహకరిస్తున్న ప్రతి ఒక్క భక్తుడికి దాతలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం భక్తులకు మహా ప్రసాదాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు హనుమ నాయక్ , లిమ్య నాయక్, చన్న నాయక్, నూతన గంటి రామలింగం, వనిపాల్ ,రాధాకృష్ణ, హరిలాల్ , తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వినాయక నిమజ్జనోత్సవం

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని సుజన పేటలో వినాయక నిమజ్జోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో యువకులు వినాయకుని ప్రతిష్టించి మూడు రోజులు పూజలు నిర్వహించిన అనంతరం శుక్రవారం డిజె సౌండ్ లతో మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు.



# మిర్యాలగూడ రవీంద్ర భారతి ఉన్నత పాఠశాలలో గిడుగు రామ్మూర్తి జయంతి కార్యక్రమం

## - ముఖ్య అతిథులుగా బీసీ జేఏసీ కో-కన్వీనర్ చేగొండి మురళి యాదవ్

**మిర్యాలగూడ/ నీలగిరి వార్త / ఆగస్టు 29**

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గంలో గల చిల్లాపురం రోడ్డులో ఉన్న రవీంద్ర భారతి ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా కోవిదుడు గిడుగు రామ్మూర్తి జయంతి కార్యక్రమంను శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రమాదేవి,బీసీ జేఏసీ కో-కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్ మాట్లాడుతూ,తెలుగు భాష కొరకు పాటుపడిన గొప్ప వ్యక్తుల్లో ఇతను ఒకరని తెలియజేశారు,విద్యార్థులకు మాతృభాష తెలుగులో పాఠాలు బోధించాలని తెలియజేసిన వ్యక్తని అలాగే తెలుగు భాష కోవిదుడని తెలియజేయడం జరిగింది.అతని జన్మ దినోత్సవం రోజున తెలుగు భాషా దినోత్సవం జరుపుకోవడం ఎంతో గర్వకారణమని తెలియజేస్తూ సంతోషదాయని ఆయన చిత్రపటానికి పూల మాలలు సమర్పించి నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందుల మధుసూదన్ రెడ్డి,బీసీ సంఘం నాయకులు కె.పి.రాజు,ఉపాధ్యాయ బృందం రవి,కోటేశ్వరరావు,ఆసిఫ్, వెంకట్ రెడ్డి,స్వరాజ్యం,విజయలక్ష్మి లలిత,అనిత,జ్యోతి,సరిత,సుమతి దీపిక తోపాటుగా విద్యార్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.



# సీజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ లో ఉద్యోగుల నియమిస్తూ కేంద్రం గ్రీన్ సిగ్నల్

## - ఎంపీ డాక్టర్ కడియం కావ్యకి కృతజ్ఞతలు తెలిపిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



వరంగల్ సీజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ త్వరలోనే ప్రారంభం. కానుంది. దీని కోసం చాలా కాలంగా కృషి చేసిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రయత్నాలు ఫలించాయి. వరంగల్‌లో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు, అందులో సిబ్బంది ఏర్పాటు కోసం ఎంపీ డా.కడియం కావ్య నిరంతరం కేంద్ర మంత్రులను కలిసి పట్టుదలతో సాధించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ వరంగల్ సీజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్ త్వరలోనే ప్రారంభం కానుందని అన్నారు. వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు, అందులో సిబ్బంది వెంటనే నియమించాలని కేంద్రమంత్రిని కలిసి కోరినట్లు ఎంపీ తెలియజేశారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం వెల్ నెస్ సెంటర్‌లో సిబ్బంది నియామకానికి ఉత్తర్వులు జారీ చేసింది . ప్రతి వెల్ నెస్ సెంటర్ లో 13 మంది ఉద్యోగులు ఉంటారని, వీరిలో డాక్టర్లు, నర్సులు, ఫార్మసిస్ట్‌లు, అటెండెంట్లు, ఇతర సిబ్బంది ఉంటారని తెలియజేసారు.

ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, వారి కుటుంబాలు చికిత్స కోసం హైదరాబాద్‌కి వెళ్ళాల్సి వచ్చేదని, ఇప్పుడు వరంగల్‌లోనే వైద్య సదుపాయం అందుబాటులోకి రానుందని ఎంపీ స్పష్టం చేసారు. ముఖ్యంగా వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇది మరింత ఉపయోగపడుతుందని తెలిపారు.వరంగల్ తో పాటు దేశవ్యాప్తంగా కొత్తగా 22 సీజిహెచ్ఎస్ వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఇందుకోసం మొత్తం 286 పోస్టులు గాను మొదటి దశలో 88 పోస్టులకు మంజూరు ఇవ్వడం జరిగింది.

# పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారానికి కట్టుబాటు

## - జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి నీలగిరి వార్త ప్రతినిధి**



జిల్లా పోలీస్ సిబ్బందిలో సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకునేందుకు "పోలీస్ వెల్ఫేర్ డే" కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ "పోలీసు సిబ్బంది సంక్షేమమే మా ప్రాధాన్యం. వారి వ్యక్తిగత, వృత్తిపరమైన మరియు శాఖాపరమైన సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారం కోసం కృషి చేస్తాను. ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారం వరకు అందుబాటులో ఉంటానని తెలిపారు.వెల్ఫేర్ డేలో భాగంగా ఎస్పీ తన చాంబర్‌లోనే సిబ్బందిని వ్యక్తిగతంగా పిలిపించి, వారి విజ్ఞాపనలను స్వీకరించారు. అనంతరం సంబంధిత శాఖాధికారులను ఆదేశించి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ఇలాంటి వెల్ఫేర్ కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగిస్తామని, ప్రతి పోలీస్ సిబ్బంది తన సమస్యను నిర్మొహమాటంగా తెలియజేయాలని ఎస్పీ తుహిన్ సిన్హాతెలిపారు.

# ముదిగొండలో కోతులు, కుక్కల బెడదపై ఆందోళన

ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 29.

ముదిగొండ: గ్రామంలో కోతులు, కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోయిందని, వాటిని నివారించాలని కోరుతూ సీపీఎం నాయకులు, గ్రామస్తులు కలిసి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు కోతులు, కుక్కల వల్ల ఎదురవుతున్న ఇబ్బందులను కార్యదర్శికి వివరించారు.

గ్రామంలో కోతులు ఇళ్లలోకి చొరబడి ఆహార పదార్థాలను ఎత్తుకుపోవడం, వస్తువులను ధ్వంసం చేయడం వంటి పనులతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని తెలిపారు. అలాగే, వీధి కుక్కల బెడద కూడా అధికమైందని, అవి వాహనాల వెంట పరుగెత్తడం, రాత్రిపూట అరుస్తూ భయభ్రాంతులకు గురిచేయడం వల్ల ప్రజలు బయటకు రావడానికి భయపడుతున్నారని చెప్పారు. పిల్లలకు, వృద్ధులకు ఈ బెడద మరింత ప్రమాదకరంగా మారిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై వెంటనే దృష్టి సారించి, కోతులు, కుక్కల బెడదను నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ నాయకుడు సూర్య విక్రమాదిత్య ఘనంగా పుట్టినరోజు వేడుకలు

ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 29.

ముదిగొండ: వల్లభి గ్రామంలో యువజన కాంగ్రెస్ నాయకుడు, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కుమారుడు అయిన సూర్య విక్రమాదిత్య పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిచ్చాల అన్వేష్, గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేశారు.

సూర్య విక్రమాదిత్య పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భవిష్యత్తులో సూర్య విక్రమాదిత్య రాష్ట్ర రాజకీయాల్లో రాణించాలని, ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలూరి భాస్కర్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు పిల్లుట్ల రాఘవ, షేక్ గుడ్ సాహెబ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు చేకూరి రామారావు, యువజన కాంగ్రెస్ నాయకులు దరిపల్లి వెంకటేష్, సురపల్లి అనిల్, సురపల్లి వీరబాబు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



# బాణాపురంలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహణ

ముదిగొండ నీలగిరి వార్త ఆగస్టు 29.

ముదిగొండ మండల పరిధిలోని బాణాపురం ఉన్నత పాఠశాలలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన హాకీ ఆటగాడు ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులతో క్రీడా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం, పాఠశాల పూర్వ విద్యార్థినులు, క్రికెట్ క్రీడలో జాతీయ స్థాయికి ఎంపికైన వై. రచిత (కాకతీయ అంతర్-విశ్వవిద్యాలయ క్రీడాకారిణి) మరియు బి. రేవతి (పాఠశాల అండర్-17 జాతీయ క్రీడాకారిణి) లను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వెంకటరామిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితా

ఓటర్ల జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే ఈనెల 30నాటికి తెలియజేయాలి.

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో గ్రామపంచాయతీ ఓటర్ల ముసాయిదా జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం హనుమకొండ జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితాను ప్రదర్శించామని, ఓటర్ల ముసాయిదా జాబితాలో ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రదర్శించిన ఓటర్ల ముసాయిదా జాబితా పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. గ్రామపంచాయతీలో ప్రదర్శించిన ఓటర్ల ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల గురించి అడిగిన పలు ప్రశ్నలకు సమాధానమిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ మాట్లాడుతూ జిల్లాలో 210 గ్రామపంచాయతీలు ఉన్నాయని, గ్రామ పంచాయతీల్లో ఓటర్ల ముసాయిదా జాబితాను గురువారం ప్రదర్శించామని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే వాటి వివరాలతో కూడిన సమాచారాన్ని అందజేయాలన్నారు. ఓటర్ల జాబితాపై గ్రామస్థాయికి తీసుకెళ్లాలని సమావేశంలో పాల్గొన్న రాజకీయ పార్టీలో ప్రతినిధులకు సూచించారు. మండల స్థాయిలో ఈనెల 30వ తేదీన మండల స్థాయిలో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏ చిన్న సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల ముసాయిదా జాబితా పై అభ్యంతరాల స్వీకరణ పూర్తి చేసి తుది ఓటర్ల



జాబితాను వచ్చే నెల రెండవ తేదీన ప్రచురణ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో గ్రామపంచాయతీ ఓటర్లు 3,70,867 ఉన్నారని, 1986 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీలతోపాటు మున్సిపల్ పరిధిలో ఓటు ఉన్నవారిని గుర్తించి ఒకే చోట ఓటు ఉండేలా చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా రెండు చోట్ల ఓట్లు ఉన్న వారిని తొలగించాలని కోరుతూ ఆ జాబితాను బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి, కార్పొరేటర్ డాక్టర్ ఇండ్ల నాగేశ్వర్ రావు, తదితరులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ. వి. శ్రీనివాస్ రావు, ఇండ్ల నాగేశ్వరరావు, నిశాంత్, ప్రభాకర్ రెడ్డి, రజినీకాంత్, ఎండి. నేహాల్, శ్యాంసుందర్, సయ్యద్ ఫైజుల్లా, కొట్టె ఏసోబు, మణి, తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత 32 కేజీల గంజాయిని తరలిస్తున్న ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ముగ్గురు నిందితులు అరెస్టు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం సుమారు 16.40 గంటలకు ఎం అభినవ్, ఎస్ఐఆర్పి కాజీపేట ఆర్ పి ఎస్ తన యొక్క సిబ్బందితో ట్రైన్స్ ఫ్లాట్ ఫార్మ్ లను చెక్ చేస్తూ సుమారు 18:45 గంటలకు వారు ప్లాట్ఫారం నెంబర్ వన్ లిఫ్ట్ వద్దకు చేరుకొనగా వారిని చూసి ముగ్గురు వ్యక్తులు అనుమానస్పదంగా కదులుచుండగా వారిని పట్టుకుని ప్రశ్నించగా వారు %ూా%1) ధరమ్‌దీర్ నాయక్, %ూా%2) రామ బెహెరా, %ూా%3) నమిత బెహెరా నిందితులు %ూా%1 నుండి %ూా%3 వరకు ఒడిశా రాష్ట్రంలోని చత్రపూర్ నుండి మహారాష్ట్ర రాష్ట్రంలోని దాదర్‌కు గంజాయిను రవాణా చేస్తూ రైలు నంబర్. 11020 కోణార్క్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ప్రయాణంలో వారు కాజీపేట రైల్వే స్టేషన్ చేరుకున్నారు. వారు గంజాయి ట్రాన్స్పోర్ట్ చేస్తున్నామని చెప్పగా వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో ముగ్గురు వ్యక్తుల వద్ద గల రెండు లగేజ్ బ్యాగులను పరిశీలించి చూడగా ఒకటి ఎరుపు కలర్ మరొకటి ఆకుపచ్చ కలర్ లగేజ్ బ్యాగులు కలవు. అట్టి బ్యాగులను పంచుల సమక్షంలో ఓపెన్ చేసి చూడగా అందులో ప్రతి బ్యాగులో ఎనిమిది బ్రౌన్ టేపు చుట్టినటువంటి ప్యాకెట్స్ మొత్తం 16 ప్యాకెట్స్ కలవు. వెంటనే ఎస్సై గంజాయి కి సంబంధించిన ఇన్వెస్టిగేషన్ కిట్టు తన యొక్క సిబ్బంది ద్వారా తెప్పించుకొని వాటిని పంచుల సమక్షంలో ఓపెన్ చేసి వేటి చూడగా ప్రతి బ్రౌన్ టేపు చుట్టినటువంటి కవర్ ఒక్కొక్కటి రెండు కేజీల చొప్పున మొత్తం 32 కేజీలు వాటి విలువ సుమారు 16 లక్షలు కలదు. వెంటనే ఎస్సై నేరస్థుల యొక్క పంచనామా రాసి నేరస్తుల వద్ద గల రెండు లగేజ్ బ్యాగులను అందులోని 32 కేజీల గంజాయిని నేరస్తుల వద్ద నుండి రెండు సెల్ ఫోన్ లను వారి ప్రయాణ టికెట్లు మరియు ఆధార్ కార్డులను స్వాధీనం చేసుకోవడం అయినది. ఎస్సై గారు అట్టి నేరస్తులను మరియు కేసు ప్రాపర్టీని తీసుకొని వచ్చి %ూనూ ౚూా% కాజీపేట గారికి తగు చర్య గురించి దరఖాస్తు ఇవ్వగా %ూనూ ౚూా% కాజిపేట్ గారు



%జతీ. చీశీ. 107/2025 ఖ/ం 8(ఛ) తీ/ష 20 (ఎ) (ఱఱ) (జ) శీట చీణూా చూఽ% కింద కేసు నమోదు చేశారు.

%ూా%4 బీరాజ్, %=/శీ% మోహన, గజపతి, ఒడిశా స్టేట్ (అబ్స్కాండింగ్), %ూా%5 అలెక్స్ సెల్: %=/శీ% థానే, మహారాష్ట్ర స్టేట్ (అబ్స్కాండింగ్)

అట్టి నేరస్తులు %ూా%-1 నుండి %ూా%-3 లను శ్రీ వి నరేష్ కుమార్ ఇన్స్పెక్టర్ ఆఫ్ రైల్వే పోలీస్ కాజిపేట్ అరెస్టు చేసి, చట్టపరమైన ఫార్మాలిటీస్ పూర్తి చేసిన తర్వాత వారిని జ్యుడీషియల్ రిమాండ్ కోసం గౌరవనీయ కోర్టు ముందు హాజరుపరిచినారు. గంజాయి పట్టుకోవడంలో ప్రతిభగనపర్చిన శ్రీ వి నరేష్ కుమార్ ఇన్స్పెక్టర్ రైల్వే పోలీస్ కాజిపేట్, శ్రీ ఎం అభినవ్ ఎస్ఐఆర్పి కాజిపేట్ ఆర్ పి ఎస్ వారి సిబ్బందిని జి చందన దీప్తి ఐపీఎస్ ఎస్పీ రైల్వే టి కృపాకర్ డిఎస్పి కాజిపేట్ రైల్వే అభినందించారు.

# శ్వేతార్క గణపతి దేవాలయంలో విశేషంగా సురసప్తి పూజలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో 2025 గణపతి నవరాత్రి ఉత్సవ కల్యాణోత్సవ వేడుకల్లో భాగంగా నేడు 9వ రోజు దేవాలయంలో షష్టి తిదిని పురస్కరించుకొని సూర్యశష్టి పూజలు నిర్వహించడం జరిగింది తొలుత సూర్య యంత్రాన్ని చిత్రీకరించి 108 సూర్య నమస్కారాలను గావించారు బ్రహ్మశ్రీ వేదమూర్తులు అయినవోలు రాధాకృష్ణ శర్మ ఆధ్వర్యంలో కులకర్ణి మహేష్ శర్మ జోషి మల్లికార్జున శర్మ మంత్రోచ్ఛలలో పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణపతి దీక్ష స్వాములు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది ఈరోజు జరిగిన కార్యక్రమాలు ఉదయం 6: 30 నిమిషాలకు చెరుకు రసంతో సప్తవరణాభిషేకము ఎనిమిది గంటలకు ఆదిగణపతి అలంకరణ సప్తరదారుడిగా శ్వేతార్క మూల మంత్ర సహిత అరుణ హెూమము 12 గంటలకు ప్రత్యేకంగా సూర్యశష్టి పూజలు సాయంత్రం 6 గంటలకు పేలాల లడ్డులతో సహస్రనామార్చన 7 గంటలకు రాచకట్ల లక్ష్మణ్ సుధాకర్ గారిచే ఉపన్యాసము మహారాజ దర్బారు సేవ నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నము రాత్రి వేళల్లో దేవాలయంలో విశేష అన్నపూర్ణ భవన్లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ ప్రత్యేక పూజ కార్యక్రమంలో దేవాలయ కార్యకర్తలు సులోచన సుజాత ఉమాదేవి ఉమారాణి మహేశ్వరి సునీత సరోజ విజయలక్ష్మి విజయ్ కోటి రజిత సీనమ్మ కవిత సదానందం భాస్కరరావు చందు ఉత్సవాల ఇన్చార్జ్ తుమ్మ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు శ్రీ లక్ష్మి వెంకటేశ్వర సేవా ట్రస్ట్ మహబూబాబాద్ నుండి సేవకులు పాల్గొన్నారు.

# గంపరాయి హెూటల్ లో నిత్యం జీడి పొట్టు పొగ

రోగాల బారిన పడుతున జనాలు

పంచాయతీ అధికార్లకు పిర్యాదు చేసినా పట్టించు కొన్న నాధుడే కరువయ్యే

పాడేరు నీలగిరి వార్త ప్రతినిధి

పాడేరు జిల్లా కేంద్రం ఏర్పడ్డాక నిత్యం జనాల రద్దీ తీవ్రంగా పెరిగింది. హెూటలకు మంచి గిరాకీ పలుకుతుంది. ఇదే అదను చూసుకొని హెూటళ్లు యాజమాన్యం ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఆహార పదార్థాలు తయారు చేసి పెట్టేపరిస్టిటి ఉంది. అందులో గంప రాయి హెూటల్ ఒకటి అంతే కాదు ఇక్కడ జీడి పొట్టు తో వంట చేస్తున్నారు. దీనివల్ల పొగ అధికంగా కమ్ము కొని ఊపిరి పీల్చడం వల్ల క్షయ వ్యాది లాంటి వ్యాది బారిన పడుతున్న పరిస్థితి నెలకొంది. ఇదే విషయం గతంలో పంచాయతీ కార్యదర్శి కి చెప్పడంతో నామా మాత్రంగా చూపడం మద్యలో ఆపేయడం చేశారు తాను బదిలీ పై వెళ్ళి పోవడం వల్ల మరల యధావిధిగా జీడి పొట్టు తో వంట చేయడం మొదలు పెట్టడం చేస్తున్నారు. గత నెల రోజుల నుండి పంచాయతీ ఈఓ రమేష్ దృష్టికి విలేఖర్లు తీసుకొని వెళ్లిన ఆపని ఈపని ఉందని చెప్పి తప్పించుకుంటూ కాలయాపన చేస్తున్నారు. అంతే కాదు గంప రాయి హెూటల్ పై గతం నుంచి వరుస కథనాలు వస్తున్న పట్టించుకోకపోవడం లేదంటే పంచాయతీ అధికార్లు ఎంతకు అమ్ముడు పోయారో అర్థం చేసుకోవాలి, ఇప్పటికైనా స్పందించక పోతే ప్రజాల ఆరోగ్యందృష్టిలో పెట్టుకొని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి చర్యలు తీసుకోవాలని కోరుతామని అంటున్నారు.







# వరంగల్ తూర్పు లో ఘనంగా నందమూరి హరికృష్ణ ఏడవ వర్ధంతి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

శుక్రవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ చైతన్య రథసారథి స్వర్గీయ నందమూరి హరికృష్ణ ఏడవ వర్ధంతి సందర్భంగా ఇసుక అడ్డ దగ్గర హరికృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం ఈ సందర్భంగా హరికృష్ణ చేసిన కార్యక్రమాలు రైతులకైతేనేమి మహిళా సోదరిమణులకు అయితే నేమి ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి చిలువేరు రవీందర్ ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ హరికృష్ణ రవాణా శాఖ మంత్రిగా ఉన్నప్పుడు మహిళా సోదరిమణులను దృష్టిలో పెట్టుకొని బస్ కండక్టర్లుగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది అదేవిధంగా రైతులు ఇబ్బందులు పడుతున్న రోజుల్లో సబ్సిడీపై ట్రాక్టర్లు అందజేయడం జరిగింది నందమూరి హరికృష్ణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడిగా అదేవిధంగా పోలీస్ బ్యూరో సభ్యుడిగా రాజ్యసభ సభ్యుడిగా తెలుగుదేశం పార్టీకి అయిన లేని సేవలు అందించిన హరికృష్ణ గారిని ఈరోజు స్మరించుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో శిర బోయిన రాజు, తౌటం సంపత్ కుమార్, పోలేపాక సాయి కుమార్, కాంద్రాతి రాజు, సుంచు మాధవ్, సింగారపు మురళి తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# పారదర్శకమైన పాలన కోసమే సమాచార హక్కు చట్టం

## - సమాచార హక్కు చట్టం కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ. శ్రీనివాస్ రావు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రభుత్వ పాలనలో పారదర్శకత, అధికార యంత్రాంగంలో జవాబుదారీతనమే సమాచార హక్కు చట్టం ముఖ్య ఉద్దేశమని తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ శ్రీనివాసరావులు పేర్కొన్నారు.

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టం 2005పై రాష్ట్ర సమాచార కమిషన్ ఆధ్వర్యంలో పి ఐ ఓ, ఆపిలెట్ అధికారులకు అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి విచ్చేసిన రాష్ట్ర సమాచార కమిషనర్లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డీసీపీలు షేక్ సలీమా, అంకిత్ కుమార్ లు పూల మొక్కలు, పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర సమాచార కమిషనర్లు పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ప్రాంగణంలో వారు మొక్కలు నాటారు.అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సులో రాష్ట్ర సమాచార హక్కుచట్టం కమిషనర్లు బోరెడ్డి అయోధ్య రెడ్డి, పీవీ శ్రీనివాసరావులు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పౌరులకు పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో కీలకమైన సాధనమని తెలిపారు. అవినీతి నిర్మూలనే లక్ష్యంగా సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చిందన్నారు. ఇందులోని అంశాలపై అధికారులు సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవాలన్నారు.

ఆర్టీఐ దరఖాస్తులు, ఫిర్యాదులు తక్కువ అందిన జిల్లాల్లో వరంగల్ జిల్లా ఓకటన్నారు. పీఐవో అధికారులు ప్రజలకు సకాలంలో పూర్తి సమాచారాన్ని అందించాలని సూచించారు. ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారం ఆలస్యం కాకుండా, చట్టంలో ఉన్న సమయపరిమితి లోపల సమాధానమివ్వాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాల నుండి 17వేల ఆర్టిఐ కేసులో పెండింగ్లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లాల పర్యటనలు చేపట్టి కేసులను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతోందని అన్నారు. పారదర్శకమైన పాలన కోసం చట్టం ఉపయోగపడాలని, ప్రజలు చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా సదుద్దేశంతో వినియోగించుకోవాలన్నారు. అధికారులు చట్టం పట్ల భయం వీడనాడి నిర్భయంగా యాక్ట్ ప్రకారం అడిగిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందజేయాలని తెలిపారు. ఆర్టిఐ చట్టాన్ని సక్రమంగా అమలు చేస్తే అవినీతి తగ్గిపోతుందని, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. అన్ని శాఖల అధికారులు 4-1బి, సిటిజన్ చార్టర్ ను పక్కాగా అమలు చేస్తే సమస్యలు తగ్గుతాయి అన్నారు.

పారదర్శకత జవాబుదారీతనంతో నిబంధనలకు లోబడి ఖచ్చితమైన సమాచారం అందించి ప్రజలకు , ప్రభుత్వానికి పౌర సమాచార అధికారులు వారధిగా నిలవాలని సూచించారు.




జిల్లాస్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి అధికారులకు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ, జిల్లాలో సమాచార హక్కు చట్టాన్ని పటిష్ఠంగా అమలయ్యేలా అధికారులకు పలు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు . ఆర్టిఐ యాక్ట్ లో 31 సెక్షన్లు 6 చాప్టర్లు ఉన్నాయని, సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్క అధికారి అవగాహన పెంచుకోవాలన్నారు. సామాన్య ప్రజలకు నిబంధనలకు లోబడి సమాచారం అందించాలని తెలిపారు. చట్టాన్ని పక్కాగా అమలు చేసేందుకు మే నెలలో కొత్త కమిషనర్లను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో గత సంవత్సరం నుండి అపరిష్కృతంగా ఉన్న ఆర్టీఐ అప్పీల్ కేసులను కలెక్టరేట్లో కమిషన్ ప్రత్యేకంగా పరిష్కారానికి చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్లు అధికారులకు ఆర్టిఐ యాక్ట్ పై దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం సమాచార హక్కు చట్టంపై పిఐఓ, జిల్లా అధికారుల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కరణ, పెండింగ్ గురించి తెలుసుకొని, పిఐఓ, అధికారుల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, కమిషనర్లను వరంగల్ ప్రఖ్యాతి గాంచిన చేనేత దర్రి బహూకరించి శాలువ, మెమెంటోలతో సన్మానించారు. జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, డిసిపి షేక్ సలీమ, అంకిత్ కుమార్ లు శాలువలతో సత్కరించారు. సమావేశ అనంతరం పెండింగ్ లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులపై ఆర్టీఐ కమిషనర్లు విచారణ నిర్వహించారు. సంబంధిత పీఐవో అధికారులు, దరఖాస్తుదారుల నుండి వివరాలు స్వీకరించి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసీపీ శుభం, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీఓలు, వివిధ శాఖల పిఐఓ లు, అప్పీలెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమానికి ఉచిత ఇండేన్ గ్యాస్ కనెక్షన్ అందజేత

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

న్యూ శాంపేట ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ వారు హంటర్ రోడ్డులోని ఏకశిలా వృద్ధాశ్రమానికి ఉచిత గ్యాస్ కనెక్షన్ ను అందజేయడం జరిగింది. రెండు సిలిండర్లతో పాటు హాట్ ప్లేటు, సురక్ష ఆప్రాన్ ను కౌండిన్య గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు అందజేసారు. ఈ సందర్భంగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ అసిస్టెంట్ మేనేజర్ కార్తీక్ మిశ్రా మాట్లాడుతూ ఇండేన్ గ్యాస్ సంస్థ ఏర్పడి 60 సంవత్సరాలు ఆయిన సందర్భంగా ఈ ఉచిత గ్యాస్ కనెక్షన్ ను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ సామాజిక బాధ్యతలో భాగంగా ఇండేన్ గ్యాస్ సంస్థ వారు ఉచిత గ్యాస్ కనెక్షన్ ను అందజేయడం అభినందించదగ్గ విషయం అన్నారు. కౌండిన్య గ్యాస్ ఏజెన్సీ లయన్ వామన్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇందుశేఖర గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధి లయన్ వెంకట్, థౌ జెండ్ పిల్లర్స్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు పరికిపండ్ల వేణు, కార్యదర్శి వైద్యం రాజగోపాల్, సభ్యులు ప్రొఫెసర్ దయాకర్ రావు, కుసుమ సత్యనారాయణ, వృద్ధాశ్రమ ప్రతినిధులు మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కట్టడాల కూల్చివేతలో బల్దియ అధికారుల ఉదాహసీనత

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



ఏనుమాముల 100 ఫీట్ల దారిలో అక్రమంగా రోడ్డు మీద నిర్మాణం చేశారని వచ్చిన ఫిర్యాదుల మేరకు, కూల్చివేయాలని వెళ్లిన బల్దియా అధికారులు బిల్డింగ్ ముందు, వెనుక, పై భాగంలో అలా.. అలా.. సన్నీతంగా.. చిన్న రెండు ఇటుకలు పడగొట్టిన తీరు."ఓ ఎమ్మెల్యే" ఫోన్ కాల్ తో మొత్తం కూల్చివేయక వెనుకడుగు వేసిన అధికారులు సోషల్ మీడియాలో బయట మొత్తం బిల్డింగ్ కూల్చివేసినట్లు మెసేజులు., వార్తలు.బడా బాబుల బిల్డింగ్ అయితే పూర్తిగా కూలగొట్టరా? పేద వాళ్ల ఇండ్లు నేలమట్టం చేసే అధికారులు. ఇక్కడ మాత్రం నామమాత్రంగా చేయడం అనేక విమర్శలకు తావిస్తోంది.ఇప్పటికైనా అధికారులు స్పందించి పూర్తిగా నేలమట్టం చేసి, రోడ్డు మార్గం సుగమం చేయాలని కోరుతున్నారు స్థానికులు..

# రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు ఆత్మీయ పరామర్శ

## - అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రి కొండా సురేఖ, మాజీ ఎంఎల్సీ మురళీధర్ రావు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పరకాల వాస్తవ్యులు, మాదారం పీఏసీఎస్ మాజీ చైర్మన్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పూజారి సాంబయ్య మరణించగా ఆ విషయం తెలుసుకున్న "రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మురళీధర్ రావు ఈరోజు పరకాల పట్టణంలోని వారి స్వగృహానికి వెళ్లి వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి వారిని ఓదార్చారు. మృతుడి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. వారి కుటుంబానికి కొండా దంపతుల సహకారం ఎల్లవేళలా ఉంటుందని భరోసానిచ్చారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పూజారి సాంబయ్య మరణించడం బాధాకరం అన్నారు. ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని తెలిపారు. పూజారి సాంబయ్య తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని వివరించారు. తాను 1999లో మొదటిసారిగా శాసనసభ్యురాలుగా ఎన్నికైనప్పటినుంచి ఒక సోదరిలాగా తనను ఆహ్వానించేవారన్నారు. సింగిల్ విండో చైర్మన్ గా పనిచేశారని. కాంగ్రెస్ పార్టీ అంటే సాంబయ్య కి అమితమైన ఇష్టమని చెప్పారు. కొండా దంపతులు కూడా అంటే సాంబయ్య కి ఎనలేని అభిమానం అని చెప్పుకొచ్చారు. పూజారి సాంబయ్య మన అందరి మధ్యన లేకపోవడం తమకు తీరని లోటు అని మంత్రి కొండా సురేఖ ఆవేదన వ్యక్తం చేశారు.



# ఉర్సు బైపాస్ రోడ్ లో సిసి రోడ్ కోసం రోడ్డు పరిశీలన

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని 40 వ డివిజన్ ఉరుసు బైపాస్ రోడ్డు లోని లక్ష్మీ ఫంక్షన్ హాల్ కు వెళ్లే దారిని వర్షాకాల%శ% రోడ్డు బురద మయం కావడంతో ఆ కాలనీ వాసులు ఇబ్బందులు పడుతూ ఉండటంతో స్థానిక కార్పొరేటర్ మరుపళ్ళ రవి మహానగర పాలక సంస్థ ఏఈ సుకృత పరిశీలించారు. స్థానిక కార్పొరేటర్ బల్దియా కమిషనర్ కు సిసి రోడ్ నిమిత్తం వినతి పత్రం అందజేశారు.



# వరంగల్ ఫోర్ట్ మండల తహసీల్దార్బండి నాగేశ్వర్ రావు పై ఏసీబీ కేసు నమోదు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఏసీబీ అధికారులు అతనికి మరియు అతని బంధువులకు సంబంధం గల 7 ప్రదేశాలలో సోదాలు నిర్వహించి 1- భవనం (1.15 కోట్లు), 17.10 ఎకరాల (1,43 కోట్లు) వ్యవసాయ భూమి, ఆభరణాలు (బంగారం - 70 తులాలు %G% వెండి 1.791 కిలోలు), చేతి గడియారాలు - 23, వాహనాలు (నాలుగు చక్రాల వాహనాలు - 2 %G% ద్విచక్ర వాహనం - 1) మరియు గృహోపకరణాలు వంటి స్థిర చరాస్తులు కలిగి ఉన్నట్లు గుర్తించినారు. గుర్తించిన ఆస్తుల విలువ దాక్యుమెంట్ విలువ ప్రకారం దాదాపు రూ.5,02,25,198/-. కేసు దర్యాప్తులో ఉన్నది.



# వేములవాడ రాజన్న ఆలయంలో అభివృద్ధి పనుల పర్యవేక్షణ

## - రాజన్న ఆలయ ఈవో రాధాబాయి

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి







రాజన్న సిరిసిల్ల వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనుల భాగంగా ఆలయ ఈవో రాధాబాయి ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై పర్యవేక్షణ చేపట్టారు. ఓపెన్ స్లాబ్ కళ్యాణ కట్ట మెయిన్ టెంపుల్ పరిసర ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఈ శ్రీ రాజేష్ డీఈలు రఘునందన్ మైపాల్ రెడ్డి ఏఈఓ జి శ్రావణ్ కుమార్ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, వెల్ది సంతోష్ ఆలయ ఇన్స్పెక్టర్ నూగురి నరేందర్ పాల్గొన్నారు అలాగే ఆలయ అర్చకులు వేద పండితులు ఇన్చార్జి స్థానాచారి నమిలికొండ ఉమేష్ శర్మ ప్రధాన అర్చకులు ఈశ్వర గారి సురేష్ చంద్రగిరి శరత్ కుమార్ తమ్మల వెంకన్న తదితరులు హాజరయ్యారు. భద్రత నిర్వహణ కోసం ఎస్పీఎఫ్ ఎస్ఐ మహేందర్ మరియు ఆలయ ఉద్యోగులు సైతం పాల్గొన్నారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా భక్తులకు మరింత సౌకర్యం కలిగించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఆలయ అధికారులు తెలిపారు.

# చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు వరంగల్ ఓ సిటీ ఇండోర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కలెక్టర్ ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ విద్య ఎంత అవసరమో క్రీడలు అంతే ఉపయోగకరమని అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని, ఆరోగ్యాన్ని, దేహ దృఢత్వాన్ని కలుగజేస్తాయని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు.జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి మాట్లాడుతూ హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ ను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఒలింపిక్స్ లో పతకం సాధించడానికి ఆయన చేసిన కృషిని వివరించారు. ఆయన ప్రత్యేక శ్రద్ధతో హాకీలో గోల్డ్ మెడల్ సాధించారని గుర్తు చేశారు. శ్రద్ధ పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. అనుభవజ్ఞులైన కోచ్ ల సహకారంతో భవిష్యత్తులో రాణించాలని ఆకాంక్షించారు.అనంతరం వివిధ క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు, విద్యార్థులకు మెడల్స్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా యువజన క్రీడా అధికారి సత్యవాణి, తహసీల్దార్ ఇక్బాల్, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కైలాష్ యాదవ్, ఖో ఖో కోచ్ అనిల్, ఖో ఖో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రమణ, హాకీ అసోసియేషన్ కార్యదర్శి అన్వర్, కోచ్ లు సుమన్, లింగమూర్తి, కుమార్, మహేష్, రవి, సిబ్బంది మౌనిక, రాజేందర్ తదితరులు క్రీడాకారులు పాల్గొన్నారు.




# బెంగుళూరు ఓపెన్ 2వ నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ 2025 గెలుపొందిన ఉప్పుల పవన్ రాజ్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి





ఆల్ ఇండియా నేషనల్ లేవల్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ 2025 సురాన కాలేజ్ పెంప్స్ బెంగుళూరు లో 24 ఆగస్టు ఆదివారం జరిగిన బెంగుళూరు ఓపెన్ కరాటే పోటీలలో వేములవాడ పట్టణం భగవంతరావునగర్ చెందిన ఉప్పుల పవన్ రాజ్ కిడ్స్ కాన్వెంట్ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి 2 చాంపియన్షిప్ కప్ లు మరియు ఓవరాల్ టీం చాంపియన్షిప్ గెలుపొందిన నాడు ఈ ఆగష్టు నెల లో వి విడా నేషనల్ పోటీలలో 6 గోల్డ్ మెడల్ మరియు 3 చాంపియన్షిప్ లు గెలుపొందినాడు ఈ సందర్భంగా కిడ్స్ కాన్వెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ దరక్షన్ వస్ పియ అభినందించారు మరియు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ వేములవాడ లో మెడి సైకిల్ బండి కార్యక్రమంలో ఉప్పుల పవన్ రాజ్ ను బెస్టాఫ్ లక్ చెప్పి అభినందించారు వేములవాడ పట్టణంలో ప్రముఖులు పవన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో నెలకొల్పిన వినాయక మండపం వద్ద రెండవరోజు అన్నప్రసాదం

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో గణేష్ నవరాత్రుల సందర్భంగా పట్టణంలోని తెలంగాణ చౌక్ లో రెండవరోజు కూడా పార్టీ ఆధ్వర్యంలో అన్నప్రసాదం కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా బిఆర్ఎస్ సినియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ ప్రజలందరికి విఘ్నాలు తోలగి ఆందరూ సంతోషంగా ఉండాలనీ ఆ వినాయకుడిని వేడుకున్నట్లు తెలిపారు ప్రతి రోజు ఆన్నదాన కార్యక్రమం ఉంటుందనీ వినాయక నిమజ్జనం దాకా కొనసాగుతుందని తెలిపారు ప్రతి రోజు అన్నప్రసాదం కార్యక్రమాన్ని దగ్గరుండి నిర్వహిస్తున్నా సీనియర్ నాయకులు నరాల దేవేందర్ యాదగిరి ప్రసాద్ రావు వెంగళ శ్రీకాంత్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నీరటి మల్లేశం మంతెన సందీప్ దుర్శట్టి ప్రేమ్ చారీ మహేందర్ యాదవ్ తిరుపతి ప్రమోద్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# వరద ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ పర్యటన

### - ప్రజలకు భరోసా వరద ప్రాంతాల్లో జిల్లా ఎస్పీ పర్యటన - ప్రజలకు భరోసా.

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

పునరావాస కేంద్రాలలో బాధితులకు పండ్లు అందజేసి మనోధైర్యం చెప్పిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర.వరద ప్రభావిత రహదారులపై ప్రయాణించే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి..

కామారెడ్డి జిల్లాలో వరదల ప్రభావిత ప్రాంతాలను జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర స్వయంగా పర్యటించి, పరిస్థితిని సమీక్షించి అధికారులకు సూచనలు చేశారు.భారీ వర్షాల కారణంగా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని టేక్రియాల్ చెరువు దగ్గరలో జాతీయ రహదారి 44 డ్యామేజ్ కావడంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ విషయమై జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించి, నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మట్లాడి రహదారిని త్వరగా పునరుద్ధరించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొగ్గుగుడిశా%-%బాన్సువాడ రూట్, బొగ్గుగుడిశా%-%నిజాంసాగర్ రహదారులు తీవ్రంగాదెబ్బతిన్నందున వాటిని పరిశీలించారు.నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి విడుదలవుతున్న నీటి ప్రభావంతో చిన్న పూల్ బ్రిడ్జ్ వద్ద పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.వాహనదారులు అప్రమత్తంగా ప్రయాణించాలని సూచించారు. తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నత అధికారులకు ఆదేశించారు.అనంతరం నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. భారీ వర్షాల కారణంగా భవనం కొంతవరకు దెబ్బతినడంతో పాటు పరిసరాల్లో నీరు నిల్వ ఉన్న విషయాన్ని గమనించి, వెంటనే నీటిని తొలగించే చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.

నిజాంసాగర్ మండలం లింగంపల్లి గ్రామానికి చెందిన సుమారు 78 మందిని గోర్గల్ పునరావాస కేంద్రంలో ఉంచగా ఎస్పీ వారిని కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి పండ్లు అందజేశారు. ఈ భారీ వర్షాలలో పోలీసుల సేవలను వారు ప్రశంసిస్తూ ఎన్నో ప్రాణాలు మీ చేతుల మీదుగా కాపాడబడ్డాయి" అంటూ అభినందించారు.తడి హిప్పర్గా, చిన్న టాక్లి, పెద్ద టాక్లీ, సిర్పూర్, లింబూర్ గ్రామాల నుంచి సుమారు 250 మందిని మద్నూర్ ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి, అలాగే 150 మందిని డోంగ్లి ప్రభుత్వ పాఠశాలలో తరలించి వసతి కల్పించారు. ఈ కేంద్రాలను జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించి బాధితులకు పండ్లు అందజేసి వారితో ముచ్చటించారు. మద్నూర్ పోలీసుల సేవలను ఎస్పీ అభినందించారు.అలాగే మద్నూర్ పోలీస్ స్టేషన్‌ను కూడా సందర్శించి స్థానిక పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.

**జిల్లా ఎస్పీ ప్రజలకు చేసిన ముఖ్య సూచనలు:**

వరద ప్రభావిత రహదారులపై ప్రయాణించే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. రహదారి అంచులు, బ్రిడ్జ్‌లు లేదా నీరు ప్రవహిస్తున్న ప్రాంతాల వద్దకు వెళ్లకూడదు. అధికారుల సూచనలు పాటిస్తూ, అవసరమైతే ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలి.

పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలు ఆందోళన



చెందకూడదని ప్రభుత్వ యంత్రాంగలు అన్ని విధాలా ఏర్పాటు మరియు సహాయం అందిస్తుందని తెలిపారు.ఏదైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే స్థానిక పోలీసులకు లేదా కంట్రోల్ రూమ్ నెంబర్ 08468-220069 లేదా డయల్ 100 కు సమాచారం అందించాలి అని తెలిపినారు.

## వరద అనంతరం ఆయా పునరుద్ధరణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ జిల్లాలో అధిక వర్షాల వల్ల సంభవించిన వరద అనంతరం ఆయా పునరుద్ధరణ పనులను పరిశీలించారు. అధిక వర్షాలతో ముంపుకు గురైన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిఆర్ కాలనీలో పర్యటించి ప్రజల సాధారణ జీవనానికి ఇబ్బంది కలుగకుండా చేపట్టిన విధ్యుత్, డ్రైనేజ్, త్రాగునీరు సరఫరా, రహదారుల పునరుద్దరణ తదితర పనులను వేగవంతం చెయ్యాలని సంభందిత అధికారులను ఆదేశించారు. కామారెడ్డి పట్టణ పరిధిలోని పెద్ద చెరువును సందర్శించి వాటర్ ఫిల్టర్ ను పరిశీలించి కామారెడ్డి పట్టణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా శుద్ధి చేసిన త్రాగునీటిని నిరంతరాయంగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అధిక వర్షాలతో దెబ్బతిన్న కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంలోని బిక్కనూర్ వాగుపై గల చెక్ డ్యాంను పరిశీలించి వెంటనే మారమ్మత్తు పనులు పూర్తి నీరు నిలువ ఉండేలా చూడాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. బిక్నూరు మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన వరద బాధితుల పునరావాస కేంద్రమును పరిశీలించి ప్రజలకు కల్పించిన సౌకర్యాలపై అరా తీసి పునరావాస కేంద్రాలలో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు.

అధిక వర్షాలతో దెబ్బతిన్న కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామం వద్ద కామారెడ్డి ఎల్లారెడ్డి రహదారిలో ఆర్ %డ%బి రోడ్డును క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజా రవాణాకు ఇబ్బంది కలగకుండా వెంటనే రోడ్డు పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మూడు రోజుల నుండి నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలతో ప్రజలను అప్రమత్తం చేసి ఎలాంటి సమస్య వచ్చిన ప్రజలకు ఇబ్బంది సహాయక చర్యల కోసం జిల్లాలో నాలుగు ఎస్.డి.ఆర్.ఎఫ్ మరియు రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని, జిల్లా కేంద్రంలోని ముంపుకు గురైన జిఆర్ కాలనీలో ప్రజలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించి వేడి వేడి ఆహారాన్ని, శుద్ధమైన త్రాగునీరు అందించడం జరుగుతుందని, దెబ్బ తిన్న రహదారులు, విద్యుత్ సరఫరా యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించబడుతున్నాయని తెలిపారు.

## వేములవాడ రూరల్ బిజెపి మండలాధ్యక్షులు బూరుగుపల్లి పరమేష్ ఆధ్వర్యంలో మండల పర్యటన

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వేములవాడ రూరల్ లో గత రెండు రోజులుగా కురుస్తున్నటువంటి భారీ వర్షాల నేపథ్యంలో మండలంలోని మల్లారం గ్రామం వద్ద కలువట్టు పైనుండి ప్రవహిస్తున్న నీటిని మరియు మూలవాగు పై నిర్మించిన పలు చెక్ డ్యాం లను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలాలలో మరియు ఇండ్ల వద్దనున్న కరెంటు పోల్స్ వద్ద అప్రమత్తంగా ఉండాలని వినాయక మండపాల వద్ద విద్యుత్ తీగల నుండి ప్రమాదం జరగకుండా చూసుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో రూరల్ అధికార ప్రతినిధి సుంకరి నరేందర్ ఉపాధ్యక్షులు లింగంపల్లి కుంటయ్య పల్లికొండ నారాయణ గుంటి వంశీకృష్ణ కార్యదర్శి గుమ్మడి శ్రీనివాస్ మందా రాజేందర్ బూత్ అధ్యక్షులు నల్ల వెంకటరెడ్డి ఆది జలంధర్ సీనియర్ నాయకులు గోపు ప్రవీణ్ దాన తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## వేములవాడ పట్టణంలోని బతుకమ్మ తెప్ప వద్ద ములవాగులో గంగమ్మ తల్లికి చీర కుంకుమ

### పసుపుతో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణం లో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని గంగమ్మ తల్లిని వేడుకున్నాము రాష్ట్రంలోని ప్రాజెక్టులన్ని జలకలతో కలకలడుతున్నాయి భారీ వర్షాలు పడిన ఆనాడు కాంగ్రెస్ పార్టీ నిర్మించిన నాగార్జునసాగర్ శ్రీ రామ్ సాగర్ కడెం వంటి అనేక ప్రాజెక్టు చెక్కుచెదరకుండా ఉన్నాయి లక్ష కోట్లతో నిర్మించామని గొప్పలు చెబుతున్న కాళేశ్వరం కృంగిపోయింది..

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మొదటి నుండి ప్రజలకు ఉపయోగపడే ప్రాజెక్టులను కడుతుంది.. వరదల్లో చిక్కుకున్న వారికి సహాయం చేయడం మరిచిపోయి కేటీఆర్ రాజకీయాలు మాట్లాడరు కేటీఆర్ వచ్చేటప్పుడీకే హెలికాప్టర్ లు వచ్చి బాధితులను సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేశారు చక్రవర్తిల రాష్ట్రాన్ని ఫామ్ హౌస్ నుండి పరిపాలించింది మీ నాన్న కాదా రాష్టాన్ని అప్పుల కుప్పలుగా మార్చిన మీరా మా గురుంచి మాట్లాడేది వరద పరిస్థితి చూస్తుంటే కేటీఆర్ వైఫల్యం కొట్టొచ్చినట్లుగా కనిపిస్తుంది నా చర్మం వలచి సిరిసిల్ల ప్రజలకు చెప్పులు కుట్టిస్తానని పెద్ద పెద్ద మాటలు మాట్లాడి కనీసం బ్రిడ్జిలు కూడా కట్టలేకపోయాడు ప్రకృతి వైపరీత్యం వల్ల వరదలు వస్తే సహాయం చేయవలసింది పోయి అక్కడ కూడా మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శిస్తున్నారు గుమ్మడికాయ దొంగ ఎవరంటే భుజాలు తాడుముకున్నట్లుగా కేసీఆర్ కేటీఆర్ కోర్టుకు వెళ్లి కాళేశ్వరం విచారణపై స్టే ఇవ్వాలని అడిగారు బీసీ ఘోస్ నివేదికను కూడా తప్పుపడుతున్నారు కెసిఆర్ హరీష్ రావు ను పిసి గోస్ కమిషన్ ఒక్కొక్కరిగా విచారించింది బిఆరెస్ పరిపాలనలో వారి చేసినవి అన్ని స్కాములే కాళేశ్వరం గోర్లు బర్లు చాపలు వేటిని వదలకుండా అన్ని స్కాం చేశారు.



## వేములవాడ ప్రభుత్వ పాఠశాలకి పనిముట్లు బహుకరణ

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రభుత్వ పాఠశాలకి పనిముట్లు బహుకరణ జరిగింది వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్న వేషాల అంజయ్య శుక్రవారం రోజున వేములవాడ ప్రభుత్వ పాఠశాలలో వివిధ తోట పనుల నిమిత్తం ఒక గడ్డపార రెండు తట్టలు మరియు రెండు చెక్క పారలు బహుకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ రాజారత్నం ఫిజికల్ డైరెక్టర్ హమీద్ మల్లేశం కోటేశ్వర్ సతీష్ మరియు చంద్రమౌళి తదితరులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు




## జల ప్రళయం నుండి కాపాడు సంకష్టహర వినాయక

### పశ్చిమ హౌసింగ్ బోర్డ్ వాసులు ప్రత్యేక పూజలు

### కామారెడ్డి ప్రజలను కాపాడు ఈశ్వర్ తనయుడా

### గణపతి మానాధారణ వేసిన స్వాములు ప్రత్యేక పూజలు

**నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి పట్టణ కేంద్రంలో శుక్రవారం రోజున వినాయక చతుర్థి నుండి అకస్మాత్తుగా సంభవించిన జలప్రళయం నుండి సమస్త భక్తులను ముఖ్యంగా మన కామారెడ్డి పట్టణ మరియు పరిసర ముంపు గ్రామాల ప్రజలను కాపాడాలని ప్రకృతి శాంతించాలని ప్రార్థిస్తూ... మన కామారెడ్డి పట్టణం పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీలో కొలువైన శ్రీ సంకష్టహరమహాగణపతి క్షేత్రములో కొలువైన మహాగణపతి స్వామి వారికి విశేష ఫలపంచామృతాభిషేక పూజాకార్యక్రమాలు అర్చకులు గణపతి దీక్షాధారుల చేత జరుగుతున్నాయి.కావున యావత్ ప్రజానికం అధైర్య పడకుండ తిరిగి సాధారణ పరిస్థితులు నెలకొనాలని శ్రీ సంకష్టహర మహాగణపతి స్వామి మాల ధారణ చేసిన భక్తులు మరియు హౌసింగ్ బోర్డ్ కాలనీవాసులు కామారెడ్డి చుట్టుపక్కల ఉన్నటువంటి భక్తులు ఈ యొక్క పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. మరియు అర్చక బృందం ఆలయ కమిటి.సంకష్టహరమహాగణపతి క్షేత్రము,పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ,కామారెడ్డి.



# సామూహిక కుంకుమ పూజలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణం మెరక వీధిలో రౌండ్ రామాలయం వద్ద రౌండ్ రామాలయం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం దగ్గర సామూహిక కుంకుమ పూజలు గురువారం జరిగాయి. వినాయక చవితి ఉత్సవాల భాగంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజలు జరిగాయి ఈ పూజకు 120 మంది మహిళా భక్తులు పాల్గొని కలశం ఏర్పాటు చేసి కుంకుమ పసుపుతో ప్రత్యేక పూజలు చేశారు.



## కామారెడ్డి సిఐ నరహరి సారు నీకు వందనాలు

### సిఐ సార్ నిన్ను మరవదు కామారెడ్డి

### పోలీస్ వ్యవస్థకు మార్గదర్శకుడు సిఐ నరహరి సార్

**నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి**



తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కామారెడ్డి సిఐ నరహరి గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు భీభత్సములో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తన బృందంతో ఫోన్ రాగానే వెళ్లి వాళ్ళ ప్రాణాలే నా ప్రాణాలు గా భావించి తన భుజాలపై బాధితులను మోసుకొని వస్తున్న సిఐ నరహరి సార్ కు మరియు మీ పోలీస్ బృందానికి కామారెడ్డి ప్రజలు వందనాలు తెలియజేస్తున్నారు. మీతో పాటు రిస్క్ లో సురక్షిత ప్రాంతాలకు తరలించిన పోలీస్ బృందాలకు మరియు ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్న కామారెడ్డి ప్రజలు.



# పేదల వైద్యానికి సీఎం సహాయనిధి భరోసా

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పేద కుటుంబాలకు అత్యవసర వైద్యానికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసానిస్తుందని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు.తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కొవ్వూరు పట్టణ పరిధిలోని ఏడుగురికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు కాబడిన రూ. 2,30,000/- ల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం కూటమి నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో దిసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి, సీనియర్ తెలుగుదేశం నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్ బిజెపి నాయకులు బి. ముత్యాలరావు పిల్లలమర్రి మురళీకృష్ణ , కౌన్సిలర్ పి నీలిమ లయన్ క్లబ్ అధ్యక్షులు పెనమాక జయరాజు కొప్పాకు జవహర్ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# అనుమతి ఇచ్చిన ప్రదేశంలో మాత్రమే నిమజ్జనం ఎమ్మార్వో లక్ష్మీ లావణ్య

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా తాళ్లపూడి మండలంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు, పందిళ్ళు మరియు నిమజ్జన కార్యక్రమాల సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి తహసిల్దార్, మండల ప్రజా పరిషత్తు అభివృద్ధి అధికారి వేణుగోపాల్ రెడ్డి మరియు ఎస్ హెచ్ ఓ లతో కలిసి వీఆర్వోలు పంచాయతీ కార్యదర్శి లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా ఎమ్మార్వో లక్ష్మీ లావణ్య మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవ కమిటీ వారు వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమం త్వరగా ప్రారంభించాలని, నిమజ్జనం రోజు రాత్రి 6.00 గంటల లోగా పూర్తి చేయాలి అని నిమజ్జనం అనుమతి ఇచ్చిన గోదావరి ఘాట్స్ వద్ద మాత్రమే చేయాలి అని, ఎవరు కూడా గోదావరి నది లోనికి వెళ్లకూడదు అని, ప్రస్తుతం గోదావరి వరద ఉధృతి ఎక్కువ ఉన్నందున వినాయక విగ్రహ నిమజ్జనం కొరకు తక్కువ మంది నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని, గోదావరి నది పరివాహక ప్రాంతము లో గజ ఈతగాళ్లు, పోలీస్, రెవెన్యూ పంచాయతీ సిబ్బంది ని గస్తీ నియమించాము, అని నిమజ్జనం విషయంలో ఎవరికి అయిన ఏవిధమైన ఇబ్బందులు ఉన్న కార్యాలయాలలో సంప్రదించాలన్నారు




# నాలుగు కేజీల గంజాయి పట్టివేత ఇరువురు అరెస్ట్

**దుబ్రిగూడ: నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని జైపూర్ జంక్షన్ వద్ద రెండు బైకులతో ఇద్దరు వ్యక్తులు నాలుగు కేజీల గంజాయితో పట్టుబడిన సంఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానిక ఎస్సై కె.పాసినాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జైపూర్ జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీలు నిర్వహిస్తుండగా. ఒరిస్సా నుండి ఆంధ్ర వైపుకు వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలను తనిఖీ నిర్వహించగా నాలుగు కేజీల గంజాయి కట్టుబడిందని ఎస్సై తెలిపారు. అయితే రెండు ద్విచక్ర వాహనాలను అదుపులో తీసుకుని ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.



# విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారుల తనిఖీ ఆకస్మిక పర్యటన

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణం లో విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఎరువుల దుకాణాలయందు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా ఎరువుల దుకాణాలయందు యూరియా మరియు కంప్లెక్స్ ఎరువు బస్తాల రికార్డు గోదాం లోని సంచులు సరిగ్గా ఉన్నాయో లేదో అని చూడడం జరిగింది. ఇట్టి తనిఖీలో సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ అందరు డీలర్స్ ఎఫ్సిఓ 1985 చట్టం ప్రకారం ఎరువులు అమ్మకాలు జరగాలని అలాగే రిజిస్టర్లు సరిగ్గా వ్రాయాలి అని తప్పనిసరిగా రసీదు రైతుకు ఇవ్వాలి అని తెలపడం జరిగింది అక్రమ నిల్వలు ఉంచారదు అని కృత్రిమ కొరత సృష్టించవద్దు అని తెలపడం జరిగింది ఇట్టి తనిఖీలో సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ విజిలన్స్ ఎన్ఫోర్స్మెంట్ కరీంనగర్ మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ వెంకట్ రెడ్డి ఏజి శ్రీనివాస్ హెడ్ కానిస్టేబుల్ సంపత్ పోలీస్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.




# పోషకార లోపాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించిన డాక్టర్ భగీరధి

### కేజీబీవీ నీ సందర్శించిన జిల్లా ఎన్ సి డి సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భగీరథి

**మార్కాపురం నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 28**

తర్లపాడు మండలం పరిధిలో కలుజులపాడు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ను. జిల్లా ఎన్. సి. డి. సి. డి ఫోగ్రామ్ ను ఆఫీసర్ డాక్టర్. భగీరధి జిల్లా ఫ్లోరోసిస్ కన్సల్టెంట్ డాక్టర్. అనిల్ సందర్శించారు. విద్యార్థు ను లకు పోషకార లోపాల వల్ల కలిగే నష్టాలు రక్తహీనత వ్యక్తిగత పరిశుభ్రత ఫ్లోరైడ్ నీరు వల్ల కలిగే సమస్యలు పళ్ళు తోముకునే విధానం మొదలకు అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. తదుపరి క్లినికల్ సైకాలజిస్ట్ ఏడుకొండలు. పిల్లలకి మానసిక ఆరోగ్యం సరిగా లేకుంటే కలిగే దుష్ప్రయోజనాలను గురించి వివరించడం జరిగింది. అనంతరం పిల్లలకి కాల్షియం టాబ్లెట్స్. విటమిన్ సి టాబ్లెట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. సోనీ. స్కూల్ ప్రిన్సిపాల్ మారుతీ దేవి. సోషియల్ వర్కర్ అనిల్. స్కూలు యాజమాన్యం పాల్గొనడం జరిగింది.




# బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న తలారి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు వైస్సార్సీపీ నియోజకవర్గం ఇంచార్జి తలారి వెంకట్రావు ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం కొవ్వూరు మండలం మద్దూరు లంక గ్రామం లో శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ తలారి వెంకట్రావు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీల్లో ఒకటి కూడా సరిగ్గా అమలు చేయలేదని ఫ్రీబస్సు వల్ల ఆటో వారికీ నష్టం. జరుగుతుందని గ్యాస్ సబ్సిడీ ఒక బండ తో సరిపెట్టారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో లో పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందివని కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చినప్పటి నుండి వైఎస్ఆర్సిపి నాయకులు అక్రమ కేసులు పెట్టి జైల్లో పెడుతున్నారని.లిక్కర్ షాప్ దూరం గా పెడతామని ఊరిమధ్యలో బెల్ట్ షాపులు లు నడుపుతున్నారు. ఇసుక ఫ్రీగా ఇస్తానని చెప్పి నాయకులు దోచుకుంటున్నారని నిరుద్యోగ భృతి లేదు.18 సంవత్సరాలు దాటినమహిళా లకి ప్రతి నెల 1500/- ఇస్తా మన్నారు సంవత్సరం గడుస్తున్న ఇప్పటికీ ఇవ్వలేదని నిరుద్యోగులకు భృతి ఇస్తానని చెప్పి ఇప్పటికీ ఇవ్వలేదని చంద్రబాబు అబద్ధపు హామీలతో జనాలని మోసంచేస్తున్నారన్నారు. రైతులకు యూరియా కూడా ఇవ్వడం లో విఫలం అయ్యారు. 16 రకాల బస్సు సర్వీస్ లలో 3 రకాల బస్సు లు మాత్రమే ఫ్రీ అని మోసం చేస్తున్నారు.ఈ కార్యక్రమం లో సుంకర సత్తిబాబు, కంచుమర్తి వెంకట్రావు జిల్లా యూత్ ప్రెసిడెంట్ కంఠమని రమేష్, గ్రామ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




# శ్రీరాజరాజేశ్వర సంస్కృత విద్యాసంస్థలలో ఘనంగా గణేష్ త్రిరాత్రోత్సవాల నిర్వహణ సంగీత కచేరీ ఏర్పాటు

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణం లో శ్రీ రాజరాజేశ్వర సంస్కృత విద్యాసంస్థలలో ప్రతి సంవత్సరం మాదిరిగానే వినాయక చవితిని పురస్కారించుకుని సుందర గణనాథుడిని విగ్రహన్ని సంస్థలలో ప్రతిష్ఠించి భక్తి శ్రద్ధలతో పూజ కార్యక్రమాలు విద్యార్థులు నిర్వహిస్తున్నారు. అయితే ఇక్కడ నెలకొల్పిన వినాయకుడిని మూడు రాత్రుల పూజల తరువాత నిమజ్జనం చేయడం ఆనవాయితీ ఈ విధానం విద్య సంస్థల ప్రారంభం నుంచి (త్రిరాత్రోత్సవాలను) నిర్వహించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు దీనిలో భాగంగా గురువారం రోజున విశ్రాంత దేవస్థాన హార్మోనిస్టు కొంటికర్ల రామయ్య శర్మ బృందంచే విద్యాసంస్థలలో సంగీత కచేరీని ఏర్పాటు చేసి అద్భుతమైన భక్తి సంగీత పాటలు భోజన గీతాలు కీర్తనలు గణనాథుని స్తుతిస్తూ నీరాజనాలు పలికించారు. విద్యార్థిని విద్యార్థులు దాదాపు మూడు గంటలు సంగీత ఆధ్యాత్మిక భక్తి పారవశ్యంలో మునిగిపోయారు ఈ సంగీత కచేరీలో రామయ్య శర్మ బృంద సభ్యులు వెంపటి సంతోష్ తబల అరుణ్ కుమార్ తదితరులు కళాకారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సంస్కృత విద్యాసంస్థల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆవుల మాల్లారెడ్డి సంస్థల పర్యవేక్షకులు శ్రీనివాస శర్మ వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి అధ్యాపకులు డాక్టర్ చందా ప్రకాశ్ భక్తియర్ డాక్టర్ సందెవేని తిరుపతి ఉపాధ్యాయులు నాగజ్యోతి తిగుళ్ళ శ్రీకాంత్ రవి నాగరాజు శ్రీలత సుమలత మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# బిజెపి రాష్ట్ర అధ్యక్షునీ కరీంనగర్ పర్యటన విజయవంతం చేద్దాం

### - బిజెపి పట్టణ అధ్యక్షులు రాపెల్లి శ్రీధర్

**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ పట్టణం లో భీమేశ్వర గార్డెన్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల బూత్ అధ్యక్షుల సమావేశంలో రాపేల్లి శ్రీధర్ మాట్లాడుతూ వచ్చేనెల 3 సెప్టెంబర్ బుధవారం రోజున కరీంనగర్ నగరానికి మొదటిసారిగా విచ్చేస్తున్న రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు పర్యటన ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ బండి సంజయ్ సూచనల మేరకు రాష్ట్ర అధ్యక్షులు పదవి స్వీకరించిన తర్వాత మొదటిసారిగా కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో పర్యటనకు విచ్చేస్తున్న సందర్భంగా బూత్ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నాయకులు పట్టణ కార్యకర్తలు పట్టణ కమిటీ సభ్యులు బూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు



# గణపతిని దర్శించుకున్న మాజీ మంత్రి గుడివాడ

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

గణపతి నవరాత్రులు సందర్భంగా మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ శుక్రవారం చోడవరం స్వయం భూ విఘ్నేశ్వరుని, సి. డి. ఎం.కమ్యూనిటి టీం ఆధ్వర్యంలో నెలకొల్పిన 63 అడుగుల ఆది గణపతిని దర్శించుకున్నారు. అనంతరం పి.ఎస్.పేట బ్రాహ్మణ వీధిలో నెలకొన్న శ్రీ లక్ష్మీ గణపతిని, నవరాత్రులకు నెలకొల్పిన విఘ్నేశ్వర మండపాలను దర్శించారు. తదుపరి పీ.ఎస్.పేట శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం చైర్మన్ పుత్రేవు శ్యాం ప్రసాద్ మాజీ మంత్రి అమర్నాథ్ కు దుస్సాలువా కప్పి, స్వామివారి చిత్రపటాన్ని అందజేసి, వేద పండితులచే ఆశీర్వాదం అందజేశారు. స్వయంభు విఘ్నేశ్వరునికి, శ్రీ లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలు జరిపిన మాజీమంత్రి అమర్నాథ్ కు అర్చకులు తీర్థ ప్రసాదాలు, స్వామి వారి ఆశీస్సులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారిశెట్టి విజయ శ్రీకాంత్ , ఎంపీపీ గాడి కాసులమ్మ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏడువాక సత్యారావు , మాజీ జెడ్పిటిసి బి. సూర్యనారాయణ, మండల అధ్యక్షుడు డివిఆర్, గండిపల్లి సత్యారావు, నాగులపల్లి చందురాంబాబు, దన్నిన వెంకటరావు, ఎంపీటీసీ శ్యామ్, లింగబాబు , పల్లా నర్సింగరావు, సిమ్మి నాయుడు, దేవరపల్లి సత్య, మండల నాయకులు,చోడవరం పట్టణ నాయకులు చోడవరం వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి వీర వెంకట సత్యనారాయణ (సత్య), అనకాపల్లి జిల్లా యూత్ ప్రెసిడెంట్ బుల్లెట్ వెంకటేష్ , పట్టణ యూత్ ప్రెసిడెంట్ గూనూరు రాజు, గూనూరు రామకృష్ణ గూనూరు ధనలక్ష్మి అరుణ , బొగ్గు శ్యామలమ్మ , బొగ్గు చందు, అల్లాడ భవాని ,ఎంపీటీసీ బైన ఈశ్వరరావు గారు, పి ఎస్ పేట సిహెచ్ బాబురావు పి ఎస్ పేట కోటి , మరియు పి ఎస్ పేట ముఖ్య నాయకులు, మరియు అత్తిలి జగన్, నవత గోవింద్ , మూర్తి, నరసింహమూర్తి పంతులు, నరసింహమూర్తి , సింగంపల్లి రాంబాబు , వేంపల్లి ఆనంద్ , హారిక రామకృష్ణ , బొడ్డు శ్రీరామూర్తి , వేచలపు ప్రకాష్ , ఉప్పల బాబు , ఓరుగంటి నెహ్రూ , మండల యువజన నాయకుడు పల్లా ధనాజీ, మండల ,పట్టణ ముఖ్య నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



# గిడుగు రామ్మూర్తి జయంతి నేడు తెలుగు భాషా దినోత్సవం

**విజయనగరం,ఆగస్ట్29నీలగిరి వార్త ప్రతినిధి**

తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడైన గిడుగు వెంకట రామమూర్తి తెలుగు కోసం ఎంతగానో కృషి చేశారు. ఆయన ఉద్యమ ఫలితంగా వాడుక భాషకు మర్యాద దక్కింది. గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చి, తెలుగులో వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడైనారు. గిడుగు రామ్మూర్తి జనవరి 22, 1940న మరణించారు. గిడుగు రామ్మూర్తి జయంతి ఆగస్టు 29 ని 'తెలుగు భాషా దినోత్సవం' గా జరుపుకుంటున్నాము. ఆగష్టు 29, 1863న శ్రీకాకుళం జిల్లా పర్వతాలపేట గ్రామంలో జన్మించారు. తండ్రి వీర్రాజు పర్వతాలపేట ఠాణాలో రెవెన్యూ అధికారిగా పనిచేస్తుండేవారు. చిన్న వయస్సులోనే రామమూర్తి తండ్రిని కోల్పోయారు. విజయనగరంలో మేనమామగారి ఇంట్లో ఉంటూ రామమూర్తి చదువు కొనసాగించారు. 1879లో మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణుడయ్యారు.ఆ రోజుల్లో గురజాడ అప్పారావుకు సహాధ్యాయి... ఆరోజుల్లోనే అతనికి దగ్గర అడవుల్లో ఉండే సవరల భాష నేర్చుకొని వాళ్ళకు చదువు చెప్పాలనే కోరిక కలిగింది. తెలుగు, సవరభాషలు రెండూ వచ్చిన ఒక సవర వ్యవహర్తను ఇంట్లోనే పెట్టుకొని సవర భాష నేర్చుకున్నారు. సవరభాషలో పుస్తకాలు రాసి సొంతడబ్బుతో స్కూళ్ళు పెట్టి అధ్యాపకుల జీతాలు చెల్లించి సవరలకు వాళ్ళ భాషలోనే చదువు చెప్పే ఏర్పాట్లు చేశారు. మద్రాసు ప్రభుత్వం వారు ఈ కృషికి మెచ్చి 1913లో 'రావ్ బహదూర్' బిరుదు ఇచ్చారు. భాషాశాస్త్రంలో అప్పుడప్పుడే వస్తున్న పుస్తకాలు చదివి వ్యాకరణ నిర్మాణ విధానం నేర్చుకొన్నారు. ముప్పై అయిదేళ్ళ కృషితో 1931లో ఇంగ్లీషులో సవరభాషా వ్యాకరణాన్ని, 1936లో సవర-ఇంగ్లీషు కోశాన్ని నిర్మించారు. మద్రాసు ప్రభుత్వం వారు గిడుగు ఆంగ్లంలో తయారుచేసిన సవరభాషా వ్యాకరణాన్ని 1931లోను, సవర-ఇంగ్లీషు కోశాన్ని 1938లోను అచ్చువేశారు. 1934లో ప్రభుత్వం అతనికి 'కైజర్-ఇ-హింద్ ' అనే స్వర్ణ పతకాన్నిచ్చి గౌరవించింది.

# జాన్వీ మూవీ సన్నీ సంస్కార్ కీ తులసి కుమారి

జాన్వీ కపూర్, వరుణ్ ధావన్ జంటగా నటిస్తున్న చిత్రం 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'. జాన్వీ లేటెస్ట్ చిత్రమిది. ఓ యువ జోడీ ప్రేమ ప్రయాణం నేపథ్యంలో శశాంక్ ఖైతాన్ తెరకెక్కిస్తున్నారు. దసర కానుకగా అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను చిత్రబృందం విడుదల చేసింది. కామెడీ ఎంటర్‌టైనర్‌గా రానున్నట్లు- టీజర్ ఆధారంగా అర్థమవుతోంది.







# నాగ్ బర్త్‌డే స్పెషల్ మ్యాష్ అప్ విడుదల

టాలీవుడ్‌లో ఎంతోమంది హీరోలున్నప్పటికీ గ్రీకువీరుడు, మన్మధుడు, కింగ్ అనగానే గుర్తొచ్చేది మాత్రం నాగార్జుననే. నటనలో శివ నుంచి మొదలు ఇక తనకు తిరుగులేదని నిరూపించుకున్నాడు. 66 ఏళ్ల వయసులోనూ భిన్నమైన పాత్రలు ఎంచుకుంటూ వరుస సినిమాలతో అలరిస్తున్నాడీ హీరో. శుక్రవారం అక్కినేని హీరో పుట్టినరోజు సందర్భంగా అన్నపూర్ణ స్టూడియోస్ ఓ స్పెషల్ మ్యాష్‌అప్ వీడియోను విడుదల చేసింది. ఇప్పటి వరకూ ఆయన చేసిన సినిమాల్లోని కొన్ని పాత్రల ఫేమస్ డైలాగులతో చేసిన ఈ వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారింది. 'ఈ ఫీల్డ్‌లో కొత్తగా ట్రై చేయాలంటే నేనే' అంటూ నాగార్జున డైలాగ్ ఆకట్టుకుంటోంది. నాగ్ బర్త్ డే సందర్భంగా అయనకు సినీ రాజకీయ ప్రముఖులు,అభిమానులు విషెస్ తెలిపారు.




# అఖండ-2 విడుదల మరింత ఆలస్యం

విజయవంతమైన 'అఖండ' చిత్రానికి కొనసాగింపుగా రూపొందుతున్న 'అఖండ 2: తాండవం' విడుదల వాయిదా పడింది. నిర్మాణానంతర పనుల కోసం అదనపు సమయం కేటాయించాల్సి రావడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా నిర్మాణ సంస్థలు ఓ ప్రకటనలో తెలిపాయి. బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రమిది. సంయుక్తా మేనన్ కథానాయిక. ఎం.తేజస్విని నందమూరి సమర్పణలో 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు. సెప్టెంబరు 25న సినిమాని విడుదల చేయాలని ఇదివరకు నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే, సినిమా స్థాయిని దృష్టిలో ఉంచుకుని మరింత నాణ్యమైన రీరికార్డింగ్, విజువల్ ఎఫెక్ట్స్ హంగుల్ని జోడించడం కోసం సినిమా విడుదలని వాయిదా వేస్తున్నట్టు- నిర్మాణ వర్గాలు తెలిపాయి. కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని పేర్కొన్నాయి. ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ అనుభూతిని పంచడం కోసం విజువల్స్ పరంగా, స్కేల్ పరంగా రాజీపడకుండా మా బృందం పనిచేస్తోంది. 'అఖండ'కి కొనసాగింపుగా వస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి. అందుకు దీటు-గా చిత్రాన్ని మలచడంపై దృష్టి పెట్టామని నిర్మాణ వర్గాలు తెలిపాయి. యువ కథానాయకుడు ఆది పినిశెట్టి ఇందులో కీలక పాత్రని పోషిస్తున్నారు. సంగీతం తమన్ అందిస్తున్నారు.

# అభిమాని పట్ల చిరు ఆప్యాయత

## ఆదోని నుంచి సైకిల్‌పై వచ్చిన మహిళకు ఆదరణ

మహోన్నత వ్యక్తిత్వం, అపారమైన సేవాతత్వంతో కోట్లాది మందికి ఆదర్శంగా నిలుస్తున్న మెగాస్టార్ చిరంజీవి మరోసారి తన మానవతా హృదయాన్ని చాటుకున్నారు. ఆదోని పట్టణానికి చెందిన వీరాభిమాని రాజేశ్వరి, చిరంజీవిని ఒక్కసారి ప్రత్యక్షంగా కలవాలన్న ఆశతో సైకిల్‌పై హైదరాబాద్‌కి సాహసోపేతమైన యాత్ర ప్రారంభించారు. శారీరకంగా, మానసికంగా ఎన్నో కష్టాలు ఎదురైనా, చిరు మీద ఉన్న అపారమైన అభిమానమే ఆమెకు బలంగా నిలిచింది. ఈ విషయం తెలుసుకున్న చిరంజీవి, ఆమెను స్వయంగా ఆహ్వానించి, తన అభిమానానికి అద్భుతమైన గుర్తుగా చీరని బహుకరించారు. అలానే తన పిల్లల చదువుకి సంబంధించిన బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. అయితే రాజేశ్వరి, తన పిల్లలతో కలిసి మెగాస్టార్‌ను కలిసిన సమయంలో చిరంజీవికి రాఖీ కట్టి, ఆయనను తన అన్నయ్యలా భావిస్తున్నట్టు- తెలిపారు. ఈ అనుబంధానికి స్పందించిన చిరు, ఆమెకు సాంప్రదాయబద్ధంగా చీరను బహుమతిగా ఇవ్వడం, ఆశీర్వాదాలు అందించడం జరిగింది. తన అభిమానిని భావోద్వేగంతో గుర్తించిన చిరంజీవి, రాజేశ్వరి పిల్లల విద్యా భారం తానే భరిస్తానని హామీ ఇచ్చారు. వారి భవిష్యత్తు వెలుగుల బాటలో సాగేలా చేయడమే తన బాధ్యతగా భావించారు. అభిమానులను కేవలం అభిమానులుగానే కాకుండా, తన కుటుంబ సభ్యుల్లా చూసుకునే చిరంజీవి గొప్ప మనసుకు ఇది మరో బలమైన ఉదాహరణగా నిలిచింది. ఈ సంఘటనకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెటిజన్లు చిరంజీవి పెద్ద మనసును ప్రశంసిస్తూ, తెరపై నటన ఒక్కటే కాదు – నిజ జీవితంలోనూ ఆయన ఓ మహామనిషి అని వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం చిరంజీవి విశ్వంభర సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ ప్రాజెక్ట్‌తో పాటు-, అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న 'మన శంకర వరప్రసాద్' చిత్రంతో కూడా ప్రేక్షకులను ఆకట్టు-కునేందుకు సిద్ధంగా ఉన్నారు. రెండు సినిమాలూ జెట్ స్పీడ్‌తో షూటింగ్ దశలో ఉన్నట్టు- సమాచారం.



